నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | అక్టోబర్ 05. 2024 | www.navatelangana.com

## డీఎస్సీ 2024 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చెయ్యండి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ పట్టణంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ మెట్టుగడ్డ లో జరుగుతున్న డీఎస్సీ 2024 సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా సందర్శించినారు. డీఎస్సీ 2024 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా అభ్యర్థులతో,కమిటీ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. పరిశీలన పూర్తయిన వెంటనే ఆ వివరాలను అన్‌లైన్‌ల్లో పొందుపరచాలని సూచించారు. ఇప్పటివరకు సర్టిఫికెట్ల పరిశీలనకు రాని అభ్యర్థులకు ఫోన్ ద్వారా సంప్రదించి నీ 1:3 నిష్పత్తికి ఎంపికైన అభ్యర్థులందరూ సర్టిఫికెట్లు పరిశీలన చేసుకునే విధంగా ప్రయత్నించవలెనని డీఈఓకు సూచించారు. కార్యక్రమంలో డీఈవో రవీందర్ ,అసిస్టెంట్ డైరెక్టర్ అనసూయ, సీఎంఓ బాలు యాదవ్ బైకాని ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ సూపరింటెండెంట్ శంభు ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్‌కు ఘన సన్మానం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థల చైర్మన్ ను ఘనంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల నర్సింహారెడ్డి సన్మానించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థల చైర్మన్ మహమ్మద్ రియాద్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ప్రవీణ్, గ్రంథాలయ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం



నవతెలంగాణ- నవాబ్‌పేట

మండల పరిధిలోని యన్మంగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సబ్జెక్టులు ఫిజిక్స్,బాటనీ సంబంధించిన పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆ కళాశాల ప్రిన్సిపాల్ మద్దిలేటి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.అర్హులైన పీజీ (పోస్టు గ్రాడ్యుయేట్)లో 50శాతం పైగా మెరిట్ సంబంధించిన సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించి ఉండాలని సూచించారు.ఈ దరఖాస్తులు ఈ నెల 14,15 తేదీలలో స్వీకరిస్తారని ఆయన ఆదేశించారు.

## తాగునీటి సరఫరా సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ



నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తాగునీటి సరఫరాలో పనిచేసే సహాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు నాలుగు రోజుల పాటు శిక్షణ ఇవ్వాలని ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ భవనంలో ఎంపీడీవో జయరాం నాయక్ అధ్యక్షతన శిక్షణ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల నియోజకవర్గ స్థాయి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పుల్లారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.గ్రామాలలో ప్రజలకు సరైన సమయంలో తాగునీరు సరఫరా అయ్యే విధంగా పనిచేయాలని సూచించారు.పై అధికారులు సూచించే విధంగా పని విధానాన్ని పూర్తి చేసి ఎలాంటి అవాంతరాలు లేకుండా పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ భద్రునాయక్, అసిస్టెంట్ ఇంజనీర్ షమీఉల్లాఖాన్, జడ్చర్ల,మిడ్జిల్ మండలాల ఇంజనీర్లు ఆయా గ్రామాల తాగునీటి సరఫరా సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దిగుబడి లేక పత్తి రైతు దిగులు..

- పెట్టుబడి పెట్టాం.. దిగుబడి శూన్యం
- అధిక వర్షాలతో నష్టపోయిన రైతన్నలు

నవతెలంగాణ- బాలానగర్

ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వర్షాధారానికి ఆధారపడిన సన్న చిన్న కారు రైతులు పత్తి, మొక్కజొన్న, జొన్న, కంది తదితర పంటలను రైతులు రైతులు సాగు చేశారు. బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో ఇదే పరిస్థితి కొనసాగుతుంది.ఈ సంవత్సరం అధికంగా వర్షాలు కురువడంతో రైతులు సాగుచేసిన పంటలు పూర్తిగా పాడైపోవటమే కాకుండా దిగుబడి కొస్తే అంతంత మాత్రమే ఉన్నదని రైతులు తెలిపారు.అధిక వర్షాల కారణంగా ఈ సంవత్సరం సాగు చేసిన పంటలన్నీ ఏపుగా ఉన్నప్పటికీ. అధిక వర్షాల కారణంగా దిగుబడి కూలిపోయామని రైతులు అవేదన వ్యక్తం చేశారు. కుంటలు, చెరువులు, చెక్‌డ్యాములు నిండినప్పటికీ భూగర్భ జలాలు భూగర్భ జలం పెరిగిందన్నారు.దీంతో అప్పులు, తెచ్చి సాగు చేసినప్పటికీ దిగుబడి రాలేదని తెలిపారు.రైతులను ప్రభుత్వం అదుకోవాలని రైతుసంఘం నాయకులు తెలిపారు.





# దడ పుట్టిస్తున్న ధరలు

- దసరా పండుగకు ధరలు దడ
- పేదలు విలవిల ధరలు దడ
- కొత్తబట్టలు వేపుడు.. వంటలకు పల్లెలు దూరం
- మాంసాహారానికి రెక్కలు
- పెరుగుతున్న నిత్యవసర ధరలు
- ఆందోళనలో సమాన్యులు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆనందాన్ని హరించివేస్తున్నాయి. విచ్చలవిడిగా ధరలు పెంచే వ్యాపారులపై చర్యలు తీసుకోవడం లేదు. ముఖ్యంగా కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమౌతున్నారు. దసరా ,దీపావలి పండగలకు పల్లెల్లో ఆనందం లేకుండా చేస్తున్నారు.అధిక వర్షాలతో పంటలు ఆశించిన స్థాయిలో దిగుబడి వచ్చే అవకాశాల్లేవు. పెట్టుబడులు రాక అప్పులు తీరే స్థితి లేదు. దీనికి తోడు నిత్యవసర ధరలు పెరగడంతో పేదలు విలవిల లాడుతున్నారు. వెల్లుల్లి కిలో రూ. 300 ల నుండి 360 కి చేరింది. అల్లంకు రూ. 100 నుండి 150, ఎండుమిర్చి రూ. 200ల నుంచి 240 చేరింది. పెసర పప్పు 150, మినప పప్పు రూ. 135, కంది పప్పు రూ. 150 నుండి 175, ఉల్లిగడ్డ ధరలు కేజీ 80 కి చేరింది. ఇక పామాయిల్ లీటరుకు రూ. 110 నుంచి 152, సోయా 110 నుంచి 152 కి చేరింది.సన్‌ఫ్లవర్ 115 నుంచి 150, వేరుశనగ 130 నుండి 163 రూపాయలకు పెరిగింది.నిత్యవసర థరలతో పాటు బట్టల ధరలు సైతం రెట్టింపు అయ్యాయి. ముఖ్యంగా టెర్లిన్, ఖాదీ, పాలిష్టర్ వంటి టెర్రికాటన్ వంటి బట్టలు మీటరుకు రూ. 150 నుంచి రెండు వందల వరకు పెరిగాయి.



పండగ వేళ వస్తువులకే కాదు నిత్యవసర సరకుల ధరలు సైతం అమాంతం పెరిగాయి. దసరా పండగ 10 రోజులు ఉండగానే జిల్లాలో కృత్రిమ కొరత సృష్టించి వ్యాపారులు ఒకో వస్తువుపై 25 నుంచి 45 శాతానికి పైగా ధరలు పెంచారు. పండగకు ఆడబిడ్డలు,బంధువులు వస్తారు.ఆర్థిక స్థోమత పెరకపోవడం గ్రామాలల్లో పెట్టుబడులు పెట్టిన రైతుల చేతిలో చిల్లి గవ్వ లేదు. పెరిగిన ధరల వల్ల గ్రామీణ ప్రజలు పండగ ఎలా జరుపుకోవాలో తెలియని స్థితిలో ఉన్నారు. ఏడాది మొత్తం ధరలు పెరగకుండా పండగ పూటనే పెరగడంతో అనేక విమర్శలు వస్తున్నాయి. బట్టల వ్యాపారులు సైతం ధరలను అమాంతం పెంచారు. ఒక వైపు ఖరీఫ్ సీజన్ అధిక వర్షాలతో అంతంత మాత్రంగా ఉండటం మరోవైపు నిత్యవసర ధరలు పెరగడంతో ఈ సారి పండగకు సామాన్యులు దూరంగా ఉండే పరిస్థితులు నెలకొన్నాయి.

### నిత్యవసర ధరలు పెరగకుండా నియంత్రించాలి

పండగల వేల నిత్యవసర ధరలు పెంచి పేదల ప్రజల నడ్డి విరుస్తున్నారు. పప్పులు, నూనె ధరలు పెరిగిపోతున్నా. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. ఏకంగా 30 నుండి 50 శాతం ధరలు పెరిగితే సామాన్యులు బతికేది ఎలా. అధికారులు బ్లాక్ మార్కెట్ చేస్తున్న వ్యాపారులను కట్టడి చేసేలా చర్యలు తీసుకోవాలి.

నర్మద ఐద్వా జిల్లా కార్యదర్శి,గద్వాల

## ఎలా కొనాలి... ఏమి తినాలి




నవతెలంగాణ- బాలానగర్

దేశంలో రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూరగాయల తోటలో పండ్ల తోటలువర్షానికి కొట్టుకు పోవటంతో కూరగాయల ధరలు బగ్గు మంటున్నాయి. శుక్రవారం బాలానగర్ మండల కేంద్రంలో టమాట వంద రూపాయలు.ఉల్లిగడ్డ 50 రూపాయలు.పచ్చి మిరప కాయలు 80 రూపాయలు. ఇలా చెప్పుకుంటూ నిత్యవసర వస్తువులకు కూడా నూనెలో పప్పులు ధరలు విపరీతంగా పెరిగాయి.శంషాబాద్ మార్కెట్ జడ్చర్ల మహబూబ్‌నగర్ హైదరాబాద్ మార్కెట్లలో కూరగాయల ధరలు పెరిగిపోవడంతో నేడు కూరగాయలకు ధరలు పెరిగాయని వాపారస్తులు తెలిపారు. ఎలా కొనాలి ఏమి తినాలి అని కొనుగోలు ద్వారాలు వాపోయారు. మేమేమీ చేయలేము అక్కడ తెచ్చిన సరుకే ఇక్కడ అమ్ముతున్నామని వ్యాపారస్తులు అంటున్నారు. బాలానగర్ మండల కేంద్రం లో ఉద్యోగులు కుటుంబాలు బీహార్. రాజస్థాన్. ఒరిస్సా. వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు కార్మికులు ఎక్కువగా ఉన్నారు. పామాయిల్ నూనె,ఉప్పు,పప్పులు ఏకంగా వ్యాపారస్తులు ధరలను పెంచేశారు.

### కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు

నిత్యవసర ధరలు పెరగడానికి వ్యాపారులు సిండికేట్‌గా మారుతున్నారు.దీంతో నూనె, పప్పులు, అల్లం,ఎల్లిగడ్డ వంటి నిత్యవసర ధరలు పెరిగిపోతున్నాయి. మార్కెట్‌లో పుష్కలంగా సరుకు ఉన్నా వ్యాపారులు గోదాములు నింపి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా పప్పు దినుసులు, నూనెలు అధికంగా వినియోగిస్తారు.వీటి కొరత కారణంగా మార్కెట్‌లో సరుకులను అధిక ధరలకు అమ్ముతున్నారు.మార్కెట్ కృత్రిమ కొరత సృష్టించే వారిపై చట్ట రిత్యాచర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు కోరారు.





## ప్రజలకు అందుబాటులో లేని డీలరు మాకొద్దు

నవతెలంగాణ- మిడ్జిల్



ప్రజలకు అందుబాటులో లేకుండా రేషన్ డీలర్ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తహసీల్దార్‌కు వెలుగోముల ప్రజలు శుక్రవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని వెలుగోముల గ్రామంలో మండల గిర్దవరి అంబిక, విచారణ చేపట్టారు. రేషన్ ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారని అధికారుల ముందే ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్ డీలర్ సమయపాలన పాటించడని, ప్రజలకు అందుబాటులో ఉండడని, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అధికారులకు తెలిపారు. రేషన్‌డీలర్ తక్షణమే షాపును ఇంటి నుండి మార్చాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో చిర్ర బాల్‌రెడ్డి , బాబా,మట్ట బాలరాజ్ గౌడ్ ,చిర్ర లక్ష్మారెడ్డి ,చీమిడి కృష్ణయ్య, రాజేందర్ రెడ్డి ,చీమిడి రాములు , రవీందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సంక్షేమ మనుగడకు గొడ్డలి పెట్టు

- ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ తంజీమే



నవతెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల జీవన పునాదులను విధ్వంసం చేసే కుట్రలో భాగంగా ఆగ మేఘాల మీద తీసుకొస్తున్న వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ చట్టంతో ముస్లింల సంక్షేమానికి గొడ్డలి పెట్టుగా మారనుందని ఆల్ ఇండియా తంజీమే ఇన్సాఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.డి.ఫయాజ్ ధ్వజమెత్తారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం వెంకట్రామిరెడ్డి భవన్‌లో రేపటి నుంచి రెండు రోజుల పాటు జరిగే ఆల్ ఇండియా తంజీమే ఇన్సాఫ్ జాతీయ సమితి సమావేశాల ఆహ్వాన,నిర్వాహణ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఎం.డి.ఫయాజ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో నుండి నేటి వరకు భారతదేశ సర్వతో ముఖాభివృద్ధికి ముస్లిం మైనార్టీ ప్రజలు నరనరాన దేశభక్తిని నింపుకొని అనేకమంది ప్రాణ త్యాగాలకు ఒడి గట్టిన చరిత్ర ఎన్నటికీ మరవరానిదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సమైక్యత సమగ్రత విఘాతం కలిగించే విధంగా రాజ్యాంగ మూల సూత్రాలకు తిలోదాకలు ఇస్తూ మతం పేరా ప్రజల మధ్య వైమాస్యాలు పెంచుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి తరుణంలో మైనార్టీల హక్కుల సాధనకై మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం వేదికగా ఈనెల 5, 6 తేదీలలో ఎనుగొండ శుభం కన్వెన్షన్ హాల్లో ఆల్ ఇండియా తంజీమే ఇన్సాఫ్ జాతీయ సమితి సమావేశాలు జరగనున్నాయన్నారు. ఈ సమావేశాల సందర్భంగా రేపు వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ చట్టంపై జాతీయ స్థాయి సెమినార్ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ సెమినార్ కి ఆలిండియా తంజీమే ఇన్సాఫ్ జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ అజీజ్ పాషా, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అయూబ్ అలీ ఖాన్, అలీగడ్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్, ఇన్సాఫ్ జాతీయ గౌరవాధ్యక్షులు అహ్మద్ షేర్వాణి సాబ్, తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఇతర మైనార్టీ సామాజిక ఉద్యమ సారధులు మేధావుల ప్రసంగాలు ఉంటాయన్నారు. జాతీయ సమితి సమావేశాలకు 29 రాష్ట్రాల నుండి కేంద్ర పాలిత ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.కనుక మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బ్యుంగి బాలకిషన్, సీపీఐ సీనియర్ నాయకులు శ్రీ పరమేశ్వర్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సురేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు, కౌన్సిల్ సభ్యులు ఎస్.శంకర్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఇన్సాఫ్ నాయకులు రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ దవాఖాన మైక్రో లారింజయల్ అరుదైన శస్త్ర చికిత్స

నవతెలంగాణ-మహబూబ్ నగర్

ప్రభుత్వ జనరల్ దవాఖాన మైక్రో లారింజయల్ అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. గురువారం గుండుమల్ మండలం నారాయణపేట జిల్లాకి చెందిన చేతన్ కౌశిక్ రెడ్డి, (16 ) సంవత్సరాలు అనే యువకుడు స్వర పేటికలోని నాడులపై ఎడమవైపు కంతి ఉండడంతో గొంతు నొప్పి తో పాటు మాట బొంగురుగా మారి గత మూడు నెలలుగా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ సమస్యపై ప్రభుత్వ జనరల్ దావకాన మహబూబ్ నగర్‌లోని విభాగాన్ని సంప్రదించగా విభాగాధిపతి,ఆసుపత్రి ఇంచార్జ్ సుపరిం టెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ రోగికి అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు వెల్లడించారు. డాక్టర్ సంపత్ కుమార్ ,అతని వైద్య బృందం డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ రామకృష్ణ , విభాగం డాక్టర్ మాధవి, డాక్టర్ అలీ, డాక్టర్ సంజీవ్, డాక్టర్ భారతి లతో కలసి రోగికి మైక్రో లారింజియల్ అనే సర్జరీని నిర్వహించి కణతి ని తొలగించారు. ఆసుపత్రి ఇంచార్జ్ సుపరింటెండెంట్ అయినా డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, ప్రభుత్వ జనరల్ హస్పిటల్ మహబూబ్ నగర్ లో ఇలాంటి శస్త్ర చికిత్స నిర్వహించడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు.




# పాఠశాల వంటగదిలో అంగన్వాడీ విద్య


### శిథిలావస్థలో భవనం

నవతెలంగాణ -నవాబ్ పేట

నవాబ్ పేట మండల పరిధిలోని రుక్కంపల్లి గ్రామ అంగన్వాడీ భవనం లేక మండల పరిషత్ పాఠశాలలో ఉన్న వంటగదిలో అంగన్వాడీ విద్య కొనసాగుతుంది.ఆ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. గోడలు నెర్రలు వారిపోయి కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు.భవనం పైన ఉన్న రేకులు కూడా విరిగిపోయి భారీ వర్షం వస్తే విద్యార్థులు ఇబ్బందులు పడుతూ తడసిపోవలసిందే అని అంటున్నారు.అంగన్వాడీ ఆయా



బుచ్చమ్మ ఆ విద్యార్థులతో బయట కూర్చుని చదువు నేర్పుతుంది.విషయం పై అంగన్వాడీ కార్యకర్త పద్మమ్మ ను అడుగగా ఇది ఒక్కటే ఖాళీగా ఉంది అని తప్పని పరిస్థితుల్లో ఉండాల్సి వస్తుంది అని అన్నారు.ప్రైవేటు అద్దె ఇంట్లో ఉందామని ఎవరిని అడిగినా కిరాయి ఇస్తామన్నా ఇవ్వడం లేదని ఆమె



చెప్పారు.అంగన్వాడీ విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును ఎంఎల్ఏ అనిరుద్‌రెడ్డి దృష్టి పెట్టి నూతన భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి అఆ విద్యార్థులకు భవనం నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరు తున్నారు. ఈ విషయం పై ఐసీడీఎస్ సూపర్వైజర్ ను వరణ కోరగా భవనం కావాలని పై అధికా రులకు విన్నవించామని ఫోన్‌లో సమాదానం అందజేశారు.

## పద్మావతి కాలనీలో సర్వేను కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని 24 వ వార్డును డీజిటల్ కార్డుల పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన 24వ వార్డు లోని పద్మావతి కాలనీలో సర్వేను కలెక్టర్ విజయేంద్ర బోయి తనిఖీ చేశారు. డీజిటల్ కార్డులో కుటుంబంలోని ప్రతివ్యక్తి యొక్క పూర్తి వివరాలు ఉంటాయన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన వార్డులో కలెక్టర్ పర్యటించారు. వెంట కమిషనర్ సొంటె రాజయ్య, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి అధికారులు ఉన్నారు

## శ్రీవాసవిలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి డిగ్రీ పీజీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.యజమాని సభ్యులు విశ్వనాథం, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్ ప్రిన్సిపాల్ కొండస్వామి ఈ ఉత్సవాలలో హజరైయ్యారు.ఈ సందర్భంగా బతుకమ్మ విశిష్టతను వారు వివరించారు. విద్యార్థులు పూలతో బతుకమ్మలను పేర్చి మన సంస్కృతిని పరవశిస్తూ ఆటపాటలతో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

## కిష్టారంలో దేవి నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల మండలం కిష్టారం గ్రామంలో మొదటిసారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జరుగు తుంది. దేవీ నవరాత్రి ఉత్సవాలను గోపాల్ రెడ్డి నిర్వహించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.తానే స్వయంగా దేవి నవరాత్రి ఉత్సవాలకు కావాల్సిన ఏర్పాట్లు అన్ని తన సొంత ఖర్చులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటిసారి తమ గ్రామంలో ఈ యొక్క నవరాత్రి ఉత్సవాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ దేవి దేవతల కృప ఎప్పుడు మాపై మా గ్రామం పై ఉండాలని గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఫోటోగ్రాఫర్లకు అండగా ఉంటా...

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉండే ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ తరపున చేపట్టే సేవా కార్యక్రమాలు అభినందనీయమని..ఫోటోగ్రాఫర్ల అభ్యున్నతికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్లందరూ వారి ఫోటో స్టూడియోలకు ఇన్సూరెన్స్ చేసుకుని ఉండాలని, దాంతో ఏదైనా ప్రమాదం సంభవించిన కుటుంబాలకు ఇబ్బంది ఉండదని ఆయన సూచించారు. ఆర్థిక పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొనే ఫోటోగ్రాఫర్లలో అవసరం ఉన్నవారికి బ్యాంకు రుణాలు సైతం మంజూరు చేయించేందుకు తనువంతులు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే ఫోటోగ్రాఫర్లకు భరోసా కల్పించారు. అనంతరం ఆయన క్రీడాకారులతోపాటు క్రికెట్ ఆడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ వస్త్ర షాపింగ్ మాల్ ప్రారంభం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర నూతన బాలాజీ వస్త్ర మందిరం షాపింగ్ మాల్ ను శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# జిల్లాలో 31 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు : కలెక్టర్

వనపర్తి : జిల్లాలో 31 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో పెరుగుతున్న ఓటర్ల దృష్ట్యా ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రం ఓటరు ఇంటి నుండి 2 కిలో మీటర్లకు ఎక్కువ దూరం ఉన్న వాటిని పరిశీలించి 31 కొత్త పోలింగ్ కేంద్రాలు, 6 లోకేషన్ మార్పులు, కొన్ని పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు కు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. ఇందులో వనపర్తి నియోజకవర్గంలో 20 కొత్త పోలింగ్ కేంద్రాలు,దేవరకద్రలో 4,మక్తల్ నియోజకవర్గంలో 1,కొల్లాపూర్ నియోజక వర్గంలో 6 పోలింగ్ కేంద్రాలు కొత్తగా ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయడం జరిగిందని తెలిపారు. కొత్త పోలింగ్ కేంద్రాలు, స్థల మార్పు పై గూగుల్ ఎర్త్ చిత్ర పటం ద్వారా చూపించారు. ఏమైనా అభ్యంతరాలు, మార్పు చేర్పులు ఉంటే చెప్పాలని రాజకీయ పార్టీల ఆమోదంతో ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్ కు పంపనున్నట్లు తెలియజేశారు. స్పందించిన పార్టీల ప్రతినిధులు స్థానికంగా కొన్ని పోలింగ్ కేంద్రాల మార్పుకు సిఫారసు చేశారన్నారు. టీచర్స్ కాలని, ఆర్టీసీ కాలని లో కొంత మంది ఓటర్లకు దూరం అవుందని, దూరం అవుతున్న వారికి సమీప పోలింగ్ కేంద్రానికి మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందించిన కలెక్టర్ మార్పు పై పరిశీలిస్తానని తెలిపారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి అవుతున్న యువత పేర్లను ఓటరు జాబితా లో నమోదు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. కొత్త ఓటర్ల దరఖాస్తులు, తొలగించాల్సిన ఓటర్ల దరఖాస్తులు, మార్పు చేర్పుల దరఖాస్తు వివరాలు ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల కై రూపొందించిన తుది ఓటరు జాబితా ఇప్పటికే ప్రచురించి అన్ని గ్రామ పంచాయతీల్లో, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఉంచడం జరిగిందన్నారు. ముసాయిదా ఓటరు జాబితాలో వచ్చిన ఫిర్యాదులు అన్ని పరిష్కరించి తుది జాబితా ప్రకటించడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీవో పద్మావతి,ఈ సెక్షన్ సూపరిండెంట్ కిషన్ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుంచి వెనాచారి, సీపీఐ(ఎం) నుంచి ఎం.డి. జబ్బార్ ,బీఆర్ఎస్ సయ్యద్ జమిల్ , బీజేపీ నుంచి కుమార స్వామి, ఎం.ఐ.ఎం నుంచి రహీం,, డిటి లు తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలి

- తహసీల్దార్లను ఆదేశించిన కలెక్టర్



వనపర్తి : కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలకు తహసిల్దార్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా శుక్రవారం సాయంత్రం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 29న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించాల్సి ఉండగా రోల్ తయారి, కొత్త పోలింగ్ స్టేషన్ల ప్రతిపాదనల పై తహశీల్దార్లకు అవగాహన కల్పించారు. మరణించిన, శాశ్వతంగా తరలిపోయిన ఓటర్ల తొలగింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, నోటీస్ జారీ చేయడం, ఫారం 7 భద్రపరచడం విధిగా జరగాలని ఆదేశించారు. ఓటు తొలగించే ముందు ఒకటికి రెండు సార్లు క్రాస్ చెక్ చేసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు.

**ధరణి ఫిర్యాదుల పరిష్కారం వేగవంతం చేయాలి**

ధరణి దరఖాస్తుల పై సమీక్ష నిర్వహిస్తూ తహసీల్దార్ స్థాయిలో పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ మ్యూటేషన్, ఖాతా మర్జింగ్, పెండింగ్ సక్షేషన్ ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించి ఆర్డీఓ లాగిన్ కు పంపించాలని సూచించారు. ఒక్కో తహసీల్దార్ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల పై సమీక్ష నిర్వహించారు. ఓ.ఆర్.సి ఆమోదించే ముందు తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి జాగ్రత్తగా చూసి పంపించాలని ఆదేశించారు. అడ్డగోలుగా ఆమోదించి పంపిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రోహిబిటేడ్ ల్యాండ్ పరిష్కరించేటప్పుడు పహాని, సేత్వార్ జాగ్రత్తగా పరిశీలించి సిఫారసు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ షుగర్ పరీక్షలు సర్వే పరిశీలన



వనపర్తి : 30 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరికీ ర్యాండం బ్లడ్ షుగర్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం అప్పాయపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పైలట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్న డయాబెటిస్ వైద్య పరీక్షల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టుగా ఒకే గ్రామాన్ని తీసుకున్నప్పటికీ త్వరలో మరో వంద గ్రామాల్లో డయాబెటిస్ పరీక్షలు ప్రారంభించి డయాబెటిస్ సమస్య ఉన్న ప్రతి ఒక్కరికీ సరైన మందులు ఉచితంగా అందించాలని డిప్యూటీ డి.యం.అండ్ హెచ్ ఓ సాయినాథ్ రెడ్డి ని ఆదేశించారు.తినక ముందు ఒకసారి, తిన్న తర్వాత మరోసారి ర్యాండంగా రక్త పరీక్షలు నిర్వహించాలని అందువల్ల ఉదయాన్నే వైద్య పరీక్షలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు.జిల్లా వ్యాప్తంగా 30 సంవత్సరాల వయస్సు దాటిన వారందరికీ డయాబెటిస్ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న వనపర్తి మున్సిపాలిటీ 10వ వార్డు, అంజనగిరి గ్రామ పంచాయతీలలో సర్వే త్వరగా పూర్తి చేయాలని బృంద సభ్యులను ఆదేశించారు.ఉదయాన్నే అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టకుండా రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎంపీడీఓ పి. రాఘవ, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ రాంచందర్ రావు, పరిమళ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

## 6న ఎన్.ఎస్ లక్ష్మీదేవమ్మ సంస్మరణ సభ

వనపర్తి : ఆదివారం ఎన్. ఎస్ లక్ష్మీ దేవమ్మ సంస్మరణ సభ వనపర్తి పట్టణం లో రాజనగరం రోడ్ కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్టు, నాయకులు ఈ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు లక్ష్మీ దేవమ్మ కుటుంబ సభ్యులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఎన్ఎస్. లక్ష్మీ దేవమ్మ వనపర్తికి చెందినవారన్నారు. మహబూబ్‌నగర్ ఎన్.బి.శ్రీహరి స్వాతంత్ర సమర యోధుడు, ప్రముఖ న్యాయవాది రెండు సంవత్సరాల క్రితం స్వర్గస్తులయ్యారని తెలిపారు. లక్ష్మీదేవమ్మ సెప్టెంబర్ 13వ తేదీన హైదరాబాదులో మరణించారన్నారు. మృత దేహాన్ని మహబూబ్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు కుటుంబ సభ్యులు అందించారన్నారు. లక్ష్మీ దేవమ్మ సిపిఎం ఉమ్మడి జిల్లా నాయ కురాలుగా మహబూబ్ నగర్ జిల్లాలో 1986-87 సంవత్సరంలో భయ ంకరమైన కరువు ఏర్పడిందన్నారు. ఆకలి చావులు సంభవించినాయన్నారు. గుమ్మడం గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆకలి చావుల కుటుంబాలను సందర్శించి ఆరోజున్న టీడీపీ ప్రభుత్వం ఎన్ టి రామారావు ముఖ్యమంత్రిని గుమ్మడం గ్రామానికి రప్పించారన్నారు. సీపీఐ(ఎం) చేపట్టిన పోరాటాల ఫలితం అన్నారు. జిల్లాలో అంబలి కేంద్రాలు దాతల దగ్గర నిధులు సేకరించి నిర్వహించిన దాంట్లో లక్ష్మీదేవమ్మ పాత్ర గొప్పదన్నారు. మహిళల సమస్యల పై అనేక పోరాటాలు నిర్వహించార న్నారు. ఈ సంస్మరణ సభకు ముఖ్య వక్తలుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపి, సీపీఐ(ఎం) మాజీ కేంద్ర కమిటీ సభ్యులు పి. మధు, ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు హాజరవుతారని తెలిపారు.

## వనపర్తి జిల్లాలో డీజే వినియోగంపై నిషేధం



వనపర్తి రూరల్ :రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వనపర్తి జిల్లా పరిధిలో మతపరమైన ఊరేగింపులు డిజె సౌండ్ సిస్టం వినియోగంపై నిషేధం విధిస్తూ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీజేల నుండి అధిక డెసి బెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉంటాయని చిన్న పిల్లలకు శాశ్వత వెలిగిన సంబంధం సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్లు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయని వారన్నారు. ఈ నిబంధనలను అతిక్రమిస్తే బి ఎస్ ఎస్ 223, 280, 292, 293, 324, బి ఎన్ ఎస్ 152 పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని వారు తెలిపారు ఈ నిషేధిత ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే పదేళ్ల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా ఉంటుందన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



పెబ్బేరు : మండలం రంగాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను వనపర్తి అదన కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్ర వారం గ్రామంలోని ముదిరాజ్ కాలనీ లో ఉన్న అంగన్వాడి సెంటర్, ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడీ సెంటర్ లను తస్మాత్తుగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో చదువు తున్న చిన్న పిల్లలకు వారి ఆరోగ్యాల గూర్చి, వయసుకు తగిన బరువు ఉన్నారా, లేదా వారికి సెంటర్ల లో అన్ని సదుపాయాలు ఉన్నాయా లేదా అని సెంటర్లకు సంబంధించిన టీచర్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎంపీ ఓ రోజారెడ్డి పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ ,కారోబార్ రాము అంగన్వాడీ టీచర్ నర్మదా పాల్గొన్నారు.



## తహసీల్దార్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ - ఆత్మకూర్

ఇటీవల బదిలీపై వచ్చిన ఆత్మకూరు మండల తహసీల్దార్ చాంద్ పాషా ను శుక్రవారం మున్సిపాలిటీ వివిధ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి ,వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,కౌన్సిలర్లు చెన్నయ్య, పోషన్న, యం. రామకృష్ణ , తబ్బుం బేగం, విజయలక్ష్మి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, పాల్గొన్నారు.

## గామాన్ని పరిశుద్ధంగా ఉంచుకుందాం

నవతెలంగాణ- పానగల్

ప్రభుత్వం చేపట్టిన డ్రై డే కార్యక్రమం భాగంగా పానగల్ కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధిఅధికారి రమాదేవి గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. కార్యక్ర మంలో ఏపీవో, వైద్య అధి కారులు, ఆశ వర్కర్లు అంగ న్వాడీలు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ ఆత్మకూర్

అమరచింత మండల పరిధిలోని రేచింతల గ్రామ శివారులో ఊక చెట్టు వాగు నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక దొంగతనంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను ఆరేపల్లి గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్సై నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ట్రాక్టర్ డ్రైవర్ మన్యం యాదయ్య ట్రాక్టర్ ఓనర్ ఏం. రాజు గా గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి ట్రాక్టర్ పై మైనింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## తెలంగాణ మెప్మా రిసోర్స్ పర్సన్స్ ఆర్పీలు యూనియన్ సీఐటీయూలో చేరిక



వనపర్తి : తెలంగాణ మెప్మా రిసోర్స్ పర్సన్స్ ఆర్పి యూనియన్ వనపర్తి జిల్లా వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు ,అమరచింత ,ఆత్మకూరు మున్సిపాలిటీలలో పనిచేస్తున్న 100 మంది ఆర్పీలు సీఐటీయూ అనుబంధ సంఘంలో స్థానిక కార్యాలయంలో శుక్రవారం సభ్యులుగా చేరారు .ఈ సందర్భంగా జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ ఆర్పీలకు ఏప్రిల్ 2024 నుండి సెప్టెంబర్ దాకా జిల్లాలో ఆరు నెలల వేతనాలు చెల్లించలేదన్నారు.ఆ బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నెలకు అతి తక్కువ వేతనం 6000 రూపాయలు ఇస్తున్నారని, ఆ వేతనం నేరుగా ఆర్పీల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని కోరారు. కానీ సమైక్య అకౌంట్లో జమచేసి అనేక రకాల ఇబ్బందులు పెట్టి వేతనాలు ఇస్తున్నారని ఇది అన్యాయం అన్నారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు జీవో నెంబర్ 60 ప్రకారం వారికి కేటగిరీల వారీగా వేతనాలు ఇస్తున్నారని, జీవో నెంబర్ 60 ప్రకారమే వీరికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్పీలు రాష్ట్రంలో 6000 మంది పనిచేస్తున్నారన్నారు. మన జిల్లాలో వందమంది పనిచేస్తున్నారని, వీరు టీ.వీ. ఏఫ్ లకు బుక్ కీపింగ్, మహిళలకు బ్యాంకు రుణాలు, శ్రీనిధి నుండి రుణాలు ఇప్పించడం ఆ రుణాలను సకాలంలో చెల్లించేలా చూడటం మహిళల అభివృద్ధికి మహిళ స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా సామాజి కంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహి స్తున్నారని, లోన్లు ఇప్పిస్తున్నారని అన్నారు. ఇంకా ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన అన్ని కార్యక్రమాల్లో వీరి పాత్ర ఉంటుందన్నారు. ఈ జిల్లా సదస్సులో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. రాజు, జిల్లా సహాయ కార్యదర్శి కే. సునీత పాల్గొని ప్రసంగించారు. వనపర్తి నుండి జి. సరస్వతి, గోప మ్మ శ్రీ లక్ష్మి ,మంజుల ,బషీరా బేగం, ఆత్మకూరు నుండి మాధవి, భారతి కొత్తకోట నుండి పీ.లావణ్య, యాస్మిన్ ఖాతూన్ ,అమరచింత నుండి కాజా, రాజేశ్వరి, గోపాల్, సంగీత పెబ్బేరు నుంచి డి. కురుమూర్తి, శివ ,ప్రమీల లు పాల్గొన్నారు.

## నక్సలైట్ పేరుతో డబ్బుల దందాకు దిగిన వ్యక్తి అరెస్టు



వనపర్తిరూరల్ : మాజీ నక్సలైట్ అని చెప్పి కొంత మంది దగ్గర నుంచి బెదిరించి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల కోనరావుపేట మండలం మామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తిప్పిరెడ్డి సుదర్శన్ రెడ్డి అలియాస్ ప్రమోద్ రెడ్డి అనే వ్యక్తి మాజీ నక్సలైట్ గా చెప్పుకొని దందాలకు దిగాడని సోలిపూర్ గ్రామానికి చెందిన తేనేటి శేఖర్ రెడ్డికి ఫోన్ చేసి రైస్ మిల్ అసోసియేషన్ నుంచి 50 లక్షలు ఇవ్వాలని డబ్బులు ఇవ్వకుంటే చంపుతానని బెదిరించడాని శేఖర్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశామన్నారు. కేసు పరిశోధనలో భాగంగా నమ్మదగిన సమాచారం.మేరకు నిందితుడి కోసం గాలి స్తుండగా ఖిల్లా గణపురం బస్టాండ్ పరిసర ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అక్కడ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించడంతో తాను నేరం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. గతంలో ఇతను ఆత్మరక్షణ కొరకు ఒక గన్ను లైసెన్స్ తీసుకొని హైదరాబాద్ ముషీరాబాద్ లో 2000 సంవత్సరంలో అక్కడే ఉన్నాడని తర్వాత అతను చార్మినార్‌ల 3.2 రివాల్వర్ జర్మనీ కంపెనీకి చెందిన దానిని కొనుక్కొని వాటిని చూపించి చిన్నచిన్న సెటిల్మెంట్లు చేసేవాడని చేప్పారు. ఆ వచ్చిన డబ్బుతో రియల్ ఎస్టేట్ రంగంలో కన్స్ట్రక్షన్ పనిని ప్రారంభించారని 2017 నుండి వ్యాపారంలో అప్పులు కావడంతో ఆర్థికంగా ఎలాగైనా ఎదగాలని ఉద్దేశంతో పెద్దపల్లిలో ఒక రైస్ మిల్ ఓనర్ను బెదిరించి 15 లక్షలు తీసుకున్నారని అదేవిధంగా సుల్తానాబాద్ కరీంనగర్ సుబేదారి, మిర్యాలగూడ వంటి ఏరియాలలో కొంతమందిని బెదిరించి డబ్బులు ఇవ్వాలని చేశారని తెలిపారు.ఈ విషయం ఎవరికైనా చెబితే చంపు తామ ని బెదిరించడనీ ఆయన తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఖిల్లా గణపురం ఎస్సై నిందితులపై నిగా పెట్టి చాక చక్యంగా అదుపులోకి తీసుకొని విచారించగా నిజా నిజాలు ఒప్పుకున్నారని ఆయన తెలిపారు ఈ కేసును ఛదించిన కొత్తకోట సీఐ రాంబాబు ఖిల్లా గణపురం ఎస్సై సురేష్ పోలీస్ కానిస్టేబుల్ లింగం రాజులను జిల్లా ఎస్పీ అభినందించారు

## దసరా పండుగకు ఊరు వెళ్తున్నారా, అప్రమత్తంగా ఉండాలి



వనపర్తి రూరల్ :దసరా పండుగకు సెలవులు ఉండటంతో చాలామంది సొంత గ్రామాలకు పట్టణాలకు ప్రయాణాలు చేస్తుంటారని ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని వాళ్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ ప్రజలకు సూచించారు. శుక్రవారం నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరాకు ఊరు వెళ్తున్నారా వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలన్నారు. .ఇంట్లో బంగారు నగలు నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకరులలో భద్రప రుచుకోవాలని విలువైన వస్తువులు ఉంటే వెంట తీసుకెళ్లాలని,, విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీలో కారులలో పెట్టడం చేయ కూడదన్నారు. ద్విచక్ర వాహ నాలను కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలని రోడ్లపై నిల్ప రాదన్నారు. బీరువా తాళాలు ఇంట్లో ఉంచ రాదని తమతోపాటే తీసు కెళ్లాలని విలువైన వస్తువుల సమాచారాన్ని వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్ప కూడదని ఆరు బయట వాహ నాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వెయ్యాలని ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకొని వాచ్మెన్ లేదా సీసీ కెమె రాలు ఏర్పాటు చేసుకోవాలని తెలి పారు.అనుమానాస్పదంగా వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదిలికపై 100కు డయల్, చేయాలని తెలిపారు.

## 'మహిళలకు ఇచ్చిన హామీని అమలు చేయాలి '

నవతెలంగాణ -పాన్‌గల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయి నీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాన్గల్ మండ లం తెల్ల రాళ్లపల్లి, తెల్ల రాళ్లపల్లి తండాలో ఐద్వా మహిళా సంగం విస్తృ స్థాయి సమావేశం ఐద్వా మహిళా సంఘ చిట్టెమ్మ పద్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయి నీల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో రెండు ప్రభుత్వాలు విఫల మైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చిట్టెమ్మ, అనిత పద్మ కృష్ణమ్మ, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జూరాలలో ఇంటింటి జ్వర సర్వే

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధి లోని జూరాల గ్రామంలో శుక్రవారం తిప్పడం పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి జ్వర సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఏఎల్ టీం సభ్యులు పంచాయతీ కార్యదర్శి దాసు, ఆరోగ్య సూపర్వైజర్ ఎం సురేందర్ గౌడ్, ఏఎన్ఎం అనిత, గ్రామ పంచాయతీ కార్మికులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ వీపనగండ్ల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో శ్రీనివాసరావు గ్రామంలో కాలనీల గుండా తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. .వీరి వెంట పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్,ఆశాకార్యకర్తలు పార్వతి, అనిత గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే మహిళా సంక్షేమ అభివృద్ధి

మదనాపురం : మహిళల సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ ద్వారానే సాధ్య మని మాజీ సర్పంచ్ వాకిట సత్యం అన్నారు.మదనాపురం మండల పరిధిలోని అజ్జకోలు గ్రామంలో శుక్రవారం నాడు మహాలక్ష్మి పథకంలో భాగంగా లబ్ది దారులకు 500 లకే గ్యాస్ సిలిండర్ మంజూరు పత్రాలను అందజేశారు. దరఖాస్తు చేసుకున్న మహిళలందరికీ 500 రూపా యలకు సిలిండర్ వర్తిస్తుందని గుర్తు చేశారు. కార్యక్ర మంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు కృష్ణవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ కుర్వ నరసింహులు, నాయ కులు గొల్ల శ్రీనివాసులు, రాములు గౌడ్, రాజిరెడ్డి, సాయిబాబా ,పరుషరాం రెడ్డి,రవి, జూరాల రాములు ,బ్రహ్మయ్యచారి, సురేందర్‌రెడ్డి ,శ్రీనివాస్,కృష్ణయ్య పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న మంచినీటి సరఫరా సహాయకుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం కొనసాగింది.ఈసందర్భంగా మిషన్ భగీరథ అధికారులు నీటి నాణ్యతను ప్రయోగాత్మకంగా పరిశీలించారు. మిషన్ భగీరథ కార్యక్రమం నదుల నుండి నీటిని సేకరించి వాటిని క్లోరినేషన్ చేసి వివిధ గ్రామాలకు ట్యాంకుల ద్వారా నింపి,గ్రామాలలోని ప్రజలకు ప్రతి ఇంటికి నల్ల ద్వారా నీటిని చేంవేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్సి ఈ వెంకట రమణ,ఈఈ మెఘారెడ్డి,ఏఈఈ రుకేందర్ రెడ్డి, ఆత్మకూరు, అమరచింత మండలాల మంచినీటి సరఫరా సహాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు

వీపనగండ్ల : ఉమ్మడి మండలంలో గోవర్ధనగిరి, వీపనగండ్ల, తూముకుంట, కొప్పునూరు, పెద్దమారు పలు గ్రామాలల్లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు జరుపుకున్నారు. పెద్ద మార్‌లోని మాజీ సర్పంచ్ గోవింద శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి పాల్గొని పూజా చేశారు. ఈ కార్యక్రమంలో భవాని మాత ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాసులు ,సంపత్ కుమార్ ,భగవంతు రెడ్డి, గోవింద జగదీష్ రెడ్డి, జీవ నరసింహ బాలచంద్ర శెట్టి, శివరాములు, టీచర్ విజయకుమార్ లోకేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పెబ్బేరు పురపాలక కేంద్రంలో ఘనం గా నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మ గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## దాతల కోసం ఎదురుచూపులు

వీపనగండ్ల :మండల పరిధిలోని గ్రామానికి చెందిన బండారు గోవిందు కుమారుడు దేవేంద్రం ఇటీవల నీట్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచి హైదరాబాదులోని భాస్కర్ మెడికల్ కళాశాలలో మెడికల్ సీటు సాధించడం జరిగింది. చిన్నతనం నుండి పేద కుటుంబంలో పెరిగి విద్యను అభ్యసించడం జరుగుతుంది. వనపర్తి చిట్యాల పాఠశాలలో చదివి పదవ తరగతిలో 10 జీబి మార్కులు సాధించి, అక్కడే ఇంటర్ కళాశాల చదివి సాంఘిక సంక్షేమ శాఖ గౌలిదొడ్డి లో నిర్వహించే నీట్ కోచింగ్ తీసుకొని పరీక్ష ఫలితాల్లో 464 మార్కులు సాధించడం జరిగింది. ఎవరైనా దాతలు సహకరించి కుమారుడి చదువుకయ్యే ఖర్చుల కు ఆర్థిక సాయం అందించాలని వేడుకుంటున్నారు. సహకారం అందించే దాతలుఈ నెంబర్లకు 9704862230, 9502838026 ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయం అందించి వైద్య విద్యకు సహకారం అందించాలని వేడుకుంటున్నారు.

## నిరంజన్ రెడ్డి పుట్టినరోజు సంబరాలు

వనపర్తి రూరల్ : మాజీమంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి 65వ పుట్టినరోజు సందర్భంగా పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ మండల యువత ఆధ్వర్యంలో పుట్టినరోజును ఘనంగా నిర్వహించి పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పండ్లు,బెడ్స్,పాలు పంచారు. నిరంజన్ రెడ్డి స్వగృహంలో పట్టణ, మండల యువత అధ్యక్షులు సూర్య వంశపు. గిరి,చిట్యాల.రాము ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. నాగవరం గ్రామ బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున రక్త దానం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ ,పిరమేష్ గౌడ్, మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, సూర్యవంశం.గిరి ,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, గొర్రెల పెంపకం అధ్యక్షులు కురుమూర్తి,మాణిక్యం, ధర్మానాయక్, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు పెబ్బేరు పురపాలక కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, నాయకులు వనం రాములు యాదవ్, విశ్వరూపం, మేకల ఎల్లయ్య, వేణు, శాంతన్న వెంకటన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | అక్టోబర్ 05, 2024 | www.navatelangana.com


## పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలి

• రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**నవతెలంగాణ-వెల్దండ**

తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం చారకొండ మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామనికి చెందిన మల్లమ్మ పేరిట మంజూరైన రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యులు వెల్దండలో అందజేశారు. మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఆ ఆస్పత్రి బిల్లులతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. సీఎం సహాయని ద్వారా మజూరైన చెక్కును గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, రూపం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'దసరాలోపు ఉద్యోగులకు డీఏలు ఇప్పించండి'



**నవతెలంగాణ-కందనూలు**

దసరాలోపు ఉద్యోగులకు డీఏలు ఇప్పించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం రాష్ట్ర ఎస్‌టీయూ భవన్, కాచిగూడలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్‌టీయూ ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ముఖ్యంగా 15 నెలలు ఆలస్యమైన పీఆర్సీ నివేదిక తెప్పించలేదని, రెండున్నర సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ఇప్పించలేదని రాష్ట్ర సంఘాన్ని అడిగినట్లు, ఈ నెలలో ప్రభుత్వం స్పందించకుంటే గత ప్రభుత్వంలో ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ఎస్‌టీయూ సంఘమే భవిష్యత్‌లో కూడా పోరాటానికి సిద్ధమవ్వాలని క్షేత్రస్థాయి ఉపాధ్యాయులు కోరినట్లు తెలిపారు. సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు సంఘం మురళి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వడ్డే హనుమంత్ రెడ్డి ఉన్నారు.

## వట్టెం భూ నిర్వాసితుల కన్నీటి గాథలు వినే నాథుడే లేడా : బీఎంపీ



**నవతెలంగాణ-బిజినేపల్లి**

వట్టెం భూ నిర్వాసితుల కన్నీటి గాథలు వినే నాథుడే లేడా అని బీఎంపీ పార్లమెంట్ ఇంచార్జ్ గద్దం విజయ్ అన్నారు. మండలంలోని వట్టెం గ్రామాన్ని బహుజన్ ముక్తి పార్టీ నాయకులు సందర్శిస్తూ గ్రామంలోని వివిధ కాలనీలలోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి ప్రజల భూములు వట్టెం రిజర్వాయర్ భూములను కోల్పోయి పంటలు లేక కనీసం కూలి చేసుకోవడానికి కూడా పనిలేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత రెండు రోజుల క్రితం అప్పుల బాధ భరించలేక కరిగెల శేకర్ అనే వ్యక్తి దళిత వ్యక్తి ఉరివేసుకొని చనిపోయినా ఏ నాయకుడు గాని, అధికారి గాని పట్టించుకునే పాపాన పోలేదన్నారు. ఇక్కడ ఏ కుటుంబాన్ని కలిసినా కన్నీటి గాదలేనని గోరటి వెంకన్న చెప్పిన 'గల్లీ చిన్నది గరీబోళ్ళ కథ పెద్దది' అన్న చందంగా ఉందని వట్టెం భూ నిర్వాసితు లకు గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పి పదేళ్లు దాటినా కట్టించలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పట్టించుకోవాలని ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్ ఈ గ్రామాన్ని సందర్శించి ప్రత్యేకం పైలెట్ ప్రాజెక్ట్ క్రింద తీసుకొని ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలన్నారు. భూ నిర్వాసితులకు అదనంగా రూ.20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎంపీ అసెంబ్లీ ఇంచార్జి నరిగె నరేందర్, భారత్ ముక్తి మోర్చా జిల్లా కన్వీనర్ కల్మూరి శేఖర్, ఎల్‌హెచ్‌పీ ఎస్ జిల్లా కార్యదర్శి రాత్లావత్ హుస్సేన్ నాయక్, ఓ లెక్చరర్ ఓం ప్రకాష్, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ప్రకాష్ రావుకు ఘన సన్మానం



**నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్**

పట్టణ సమీపంలోని సూర్యలతా స్పిన్నింగ్ మిల్‌లో ఇటీవల జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో బీఆర్ఎస్ కార్మిక సంఘం అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన సూర్య ప్రకాష్ రావును బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పట్టణంలో ఘనంగా సన్మానించారు. తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు గణేష్, మార్చాల గ్రామానికి చెందిన నాయకులు కిషోర్, లింగం తదితరులు సూర్యప్రకాష్‌కు శాలువా కప్పి పూల మాలలతో సత్కరించారు. కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో గెలుపొంది వాటికి మంచి పేరు తెచ్చారని కొనియాడారు. కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 8న గోదాం ప్రారంభోత్సవం



**బల్మూరు :** ఈనెల 8న మండల కేంద్రంలోని అగ్రికల్చర్ గోదాం ప్రారంభోత్సవ ఏర్పాట్లను శుక్రవారం అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్ పరిశీలించారు. గోదాం ప్రారంభోత్సవానికి ముందుగానే గోదాంకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని వారు అధికారులకు సూచించారు. ప్రారంభోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అగ్రికల్చర్ శాఖ అధికారులు గోదాంకు సంబంధించిన అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులున్నారు.

## 'సక్రమంగా కూలీ డబ్బులు అందేలా చూడాలి'

**తిమ్మాజిపేట :** ఉపాధి హామీలో భాగంగా పనిచేస్తున్న కూలీలకు డబ్బులు సక్రమంగా అందేలా చూడాలని అడిషనల్ డీఆర్డీఓ రాజేశ్వరి అన్నారు. మండలంలోని ఇప్పలపల్లిలో శుక్రవారం ఆమె ఎవెన్యూ ప్లాంటేషన్ ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న మొక్కలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ డబ్బులు సక్రమంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈనెల చివరి వరకు హరితహారం 100శాతం ఉండేటట్లు చూడాలన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఇంచార్జ్ ఎంపీడీవో రాములు నాయక్, ఏపీఓ సత్యనారాయణ ఉన్నారు.



## రికార్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

**నవతెలంగాణ-కందనూలు**



విద్యార్థినిపై అసభ్యకరంగా వేధించి, మాట్లాడిన రికార్డు అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థుల పట్ల రికార్డు అసిస్టెంట్ అసభ్యకరంగా మాట్లాడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ మిగతా విద్యార్థులను కూడా వారు వేధిస్తున్నారన్నారు. విద్యార్థులకు విద్యాబోధన అందించాల్సిన వారే విద్యార్థుల పట్ల ఇలా వ్యవహరించడం కరెక్ట్ కాదన్నారు. మహిళలపై రక్షణ లేకుండా వివక్షత కోల్పోతున్నారన్నారు. కావున విద్యార్థులపై అసభ్యకరంగా వేధించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, కార్తీక్, విగ్నేష్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

### మార్కెట్ కమిటీ చైర్మన్‌ల భర్తీ కోసం..

# ఎదురుచూపులు

• చైర్మన్ పదవి దక్కించుకునేందుకు పలువురు నాయకుల ప్రయత్నాలు

• కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ పదవి దక్కేది ఎవరికో..?



**నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్**

అసెంబ్లీ ఎన్నికలు ముగిసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పది నెలలు అవుతున్నప్పటికీ కల్వకుర్తి నియోజకవర్గంలో మాత్రం నామినేటెడ్ పదవుల భర్తీ జరగలేదు. దీంతో పార్టీ కోసం పనిచేసిన నాయకులు నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గంలో ఆమనగల్లు, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాన్ని నియమించాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా అనేక వ్యవసాయం మార్కెట్లకు ప్రభుత్వం పాలకవర్గాలను నియమించినప్పటికీ ఇక్కడ మాత్రం ఇప్పటివరకు ఎవరిని నియమించలేదు.దీంతో మార్కెట్ చైర్మన్ పదవి కోసం పలువురు నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆమనగల్లు మండలంలో పలువురు అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికలలో ఆమనగల్లు మండలంలో కాంగ్రెస్ పార్టీకి తక్కువ ఓట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలోని చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనేది అంతు చిక్కడం లేదు. బలమైన నాయకుడికి చైర్మన్ పదవి కట్టబెట్టేందుకు అధిష్టానం ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైసిగండి శ్రీనివాస్‌గౌడ్, గుర్రం కేశవులు, యాట నరసింహ, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు చైర్మన్ పదవి కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.చివరికి చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో చూడాలి.

**కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ పదవి దక్కేది ఎవరికో..?**

కల్వకుర్తి వ్యవసాయం మార్కెట్ చైర్మన్ పదవి దక్కేది ఎవరికో అనే చర్చ జోరుగా సాగుతుంది. కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం కోసం పనిచేసిన పలువురు నాయకులు చైర్మన్ పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. వెల్దండ మండలానికి చెందిన సంజీవ్ యాదవ్‌తో పాటు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఎన్నం భూపతిరెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరుల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. ఎవరి స్థాయిలో వారు చైర్మన్ పదవి దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో వేచి చూడాలి..!

## డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

• కలెక్టర్ బాదావత్ సంతోష్





**నవతెలంగాణ-వెల్దండ**

తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు పేరిట రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని కంటోన్‌పల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వేను కలెక్టర్ ఆకస్మిక చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని కేశమోని పెంటమ్మ, జావాజీ నాగమ్మల ఇండ్ల వద్ద కొనసాగుతున్న డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారి ఇంటి వివరాల నమోదును ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించారు. ప్రభుత్వం ద్వారా అందిన డేటా బేస్‌లో పరిశీలన చేశారా అని కలెక్టర్ సర్వే టీమ్ లీడర్‌ను అడిగారు. డేటా బేస్‌లో పేర్లు ఉన్న వారికి ఫారం-1లో పేర్లు నమోదు చేసుకొని, డేటా బేస్‌లో పేర్లు లేని వారి వివరాలు ఫారం-2లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ డబ్బు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని గ్రామస్తులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా పొందుపర్చాలని సూచించారు. ఇంటి నెంబరు, చిరునామా, కుటుంబ యజమాని ఎవరు, కుటుంబ సభ్యులకు యజమానితో గల సంబంధం వంటి వివరాలను పక్కాగా సేకరించాలన్నారు. నిర్ణీత సమయం లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు ఒక్కో బృందం 30 నుండి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి సరఫరా అవుతున్న గుడ్లను, సన్నబియ్యం నాణ్యతను పరిశీలించారు. బియ్యంలో ఏమన్నా పురుగులు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గుడ్డు పరిమాణం చిన్నగా ఉంటే తీసుకోరాదని, అందుకుతగ్గ బరువు ఉండే గుడ్లను మాత్రమే తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రానికి విద్యార్థులు అధిక శాతం హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థుల ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం కంటోన్‌పల్లి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీఓ శీను, వెల్దండ తహసిల్దార్ కార్తీక్‌కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి ఫయాజ్, తదితరులుఉన్నారు.

### ఎల్ఆర్ఎస్ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరగాలి : కలెక్టర్

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలో లేఔట్ రెగ్యులేషన్ స్కీమ్ కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ప్లాట్లను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శులు గ్రామాలలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లేఔట్ రెగ్యులేషన్ స్కీంలో భాగంగా గతంలో ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న మహమ్మద్ రషీద్ ప్లాటును కలెక్టర్ అధికారులతో కలిసి మండల కేంద్రంలోని ఇంపీరియల్ హోమ్ న్యూ కాలనీ పరిధిలోని సర్వేనెంబర్లు 714, 715, 716, 667, 668లలో గల ప్లాట్ నెంబర్ 30, 35లను పరిశీలించారు. పంచాయతీ సెక్రటరీ గిరిని అడిగి ప్లాట్ల వివరాలు, ఈసీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న యజమాని స్థల డాక్యుమెంట్లను, ప్లాట్ విస్తీర్ణం రోడ్డు హద్దులను పరిశీలించారు. పరివేక్షణ బృందాల అధికారులు తమ మొబైల్ ద్వారా నమోదు చేసే వివరాల ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వెల్దండ తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీఓ లక్ష్మణ్, నీటి పారుదల ఏఈ తిరుపతయ్య, ఎంఆర్ఐ శంకర్ ఉన్నారు.

## ఆధ్యాత్మికతతో శాంతియుత జీవనం సాధ్యం

• ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

**నవతెలంగాణ-తెలకపల్లి**

ఆధ్యాత్మికతతో శాంతియుత జీవనం సహకార గుణాలు పెంపొందుతాయని ప్రజాకవి, ప్రముఖ వాగ్గేయకారుడు, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. గురువారం రాత్రి మండల పరిధిలోని గౌరారం గ్రామంలో చెన్నదాసు ప్రియ శిష్యుడు యక్షగాన కళాకారుడు గోరటి నరసింహ 16వ ఆరాధన ఉత్సవాలు వారి స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఆయన కుమారుడు ప్రముఖ కవి, ప్రజా వాగ్గేయకారుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న వారి తండ్రి గోరటి నరసింహ ఆరాధన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువులు ఈశ్వరయ్య, హనుమంత్‌రెడ్డి, వెంకటపతి కేశవాచారి, బాలస్వామి, చెన్నయ్య, బాలపీరు, ఆంజనేయులు ఆధ్వర్యంలో భజన సంకీర్తనలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజాము వరకు భజన భక్తి పాటలు సంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు, యక్షగాన రంగస్థల కళాకారులు చింతామణి, సత్య హరిచంద్ర నాటక ప్రదర్శన నిర్వహించారు. యక్షగాన కళాకారు అల్లి రాణి విరాటపర్వం ప్రదర్శించారు. కార్యక్రమంలో గ్రామస్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు హనుమంత్‌రెడ్డి, వెంకటపతి కేశవాచారి, బాబుమియా, ఉపాధ్యాయ కళాకారులు బాలస్వామి, మద్దిలేటి, యక్షగాన కళాకారులు చెన్నయ్య, రామస్వామి, ఆంజనేయులు, బాలపీరు, కళాకారులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

• తెలంగాణ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి బి.బాలపీరు

**నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారతదేశ రైతాంగానికిచ్చిన హామీలన్నీ అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి బి.బాలపీరు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని ముక్కిడిగుండం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో లకీంపూరి కేరిలో రైతుల ఊచకోతకు నిరసనగా చనిపోయిన రైతులకు నివాళులు అర్పించి రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు రైతాంగ పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం హరిత విప్లవ పితామహుడు డాక్టర్ స్వామినాథన్‌కు మరణించిన తర్వాత భారతరత్న ఇవ్వడం కాదు ఆయన సూచించిన 'మద్దతు ధరల చట్టం' చేసి పార్లమెంటులో ఆమోదించాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. దేశవ్యాప్తంగా రైతులు పండించే పంటలకు శాస్త్రీయ పద్ధతిలో మద్దతు ధరలు నిర్ణయించి అన్ని రకాల పంటలను ప్రభుత్వాలే కొనుగోలు చేయాలని, అలా చేసినప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. విద్యుత్ సవరణ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని దేశానికి అన్నం పెడుతున్న రైతులకు కనీస పెన్షన్ ఇవ్వాలని పంటలకు సరిపడు పెట్టుబడి బ్యాంకుల ద్వారానే ఇప్పించాలనిడిమాండ్ చేశారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం రైతు సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటస్వామి, బాలయ్య, బాలస్వామి, బాలకిష్టయ్య, కాసిం, గౌడమ్మ, పుల్లమ్మ, లక్ష్మీబాయి, కేడమ్మ ఉన్నారు.

## రేషన్ బియ్యం బంద్ చేస్తే ఎట్లా : సీఐటీయూ



**నవతెలంగాణ-వంగూరు**

మండలంలోని అన్నారం, పోతారెడ్డిపల్లి, జాజాల, ఉల్పర మిట్ట, సదగోడు, డిండి, చింతపల్లి గ్రామాలకు సెప్టెంబర్ నెల ఇవ్వాల్సిన రేషన్ బియ్యం ఇవ్వకుండా డీలర్లు నిర్లక్ష్యం వహించారని సిఐటియు నాయకులు పరుశరాములు మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి రైతు సంఘం లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. నెలనెలా ఇవ్వాల్సిన రేషన్ బియ్యం ఎందుకు ఇవ్వలేదని జాజాల డీలర్లు నిలదీసి అడిగ్గా జిల్లా కేంద్రం నుండి ప్రతినెల 15లోపు రావాల్సిన బియ్యం 21 తారీకు రావడంతో 22వ తారీకు లబ్ధిదారులకు ఇద్దామని అనుకునే లోపు సర్వర్ బంద్ కావడంతో ఇవ్వలేకపోయామని డీలర్ సర్ది చెప్పారు. ఆరు గ్రామాలకు రేషన్ బియ్యం ఎందుకు సరఫరా చేయలేదని తహసీల్దార్ కార్యాలయం డీటీని వివరణ కోరగా జిల్లా కేంద్రం నుండి లేటుగా వచ్చిన బియ్యం సంగతి డీలర్లు తమ దృష్టికి తీసుకురాలేదన్నారు. మండల, జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోని సమయానికి బియ్యంఅందటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కూడా మేము జిల్లా అధికారి జేసీకి సమాచారం ఇచ్చామని తెలిపారు. ఏదేమైనాప్పటికీ పూట గడవని పేద ప్రజలు ఎందరో ఉన్నార ని ఒక నెల రేషన్ బియ్యం ఇవ్వకుంటే వారి యొక్క జీవనం కొనసాగించేదెల్లా అని సీఐటీయూ నాయకులు ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధించిన అధికా రులు చొరవ తీసుకొని 2నెలల బియ్యం ప్రస్తుతం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కిష్టారెడ్డి, రామచందర్, జిలకర ఆంజనేయులు, వాడాల వెంకటయ్య, పులిజాల బాలస్వామి ఉన్నారు.

## నిరుద్యోగ భృతి కల్పించాలని తహసీల్దార్‌కు వినతి

**నవతెలంగాణ-తాడూరు**

నిరుద్యోగ భృతి కల్పించాలని తాడూరు తహసీల్దార్‌కు డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేసిన వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు గడ్డం మాశన్న, మహానాడు జిల్లా నాయకులు చెట్టి చంద్రయ్య మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం నెలకు రూ.4500 నిరుద్యోగ భృతి ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు లేకుండా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో దళిత నాయకులు జెట్టి చంద్రయ్య గడ్డం మాషన్న, లక్ష్మయ్య పరశురాం అర్జున్ యాదయ్య పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదవాలి

• అదనపు కలెక్టర్ దేవ సహాయం



**నవతెలంగాణ-అచ్చంపేట**

ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదవాలి విజయం సాధించాలని అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం అన్నారు. శనివారం పట్టణంలోని బాలసదన్ వసతి గృహాన్ని డిస్టిక్ ఇన్‌స్పెక్టర్ కమిటీ సందర్శించింది. విద్యార్థినిలతో మాట్లాడి వసతులు సౌకర్యాలు గురించి తెలుసుకున్నారు. పిల్లలకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి ఆటలు కూడా ఆడాలని విద్యార్థులకు సూచించారు. ఆయన వెంట డీఐసీ సభ్యులు శ్రీధర్, ప్రసన్న, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీశైలం గౌడ్, పీఓఐసీ సుదర్శన్ ఉన్నారు.

## 'ఎల్ఆర్ఎస్ ప్రక్రియకు ప్రజలు సహకరించాలి'



**ఊరుకొండ :** గ్రామాల్లో ప్రజలు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిశీలించేందుకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులతోపాటు ప్లాట్‌కు సంబంధించిన డాక్యుమెంట్స్ అధికారులకు ఇచ్చి సహకరించాలని ఎంపీడీవో ఈ.కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాచాలపల్లి, మాదారం గ్రామాల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ప్లాట్స్ యజమానులతో మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయడానికి కావాల్సిన డాక్యుమెంట్స్ పంచాయతీ కార్యదర్శులకు అందజేస్తే వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయుటకు వీలవుతుందన్నారు.కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 'బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం'

**తెలకపల్లి :** అందరం కలిసి బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దామని కోనేరు సంస్థ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పర్వతాపూర్‌లో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో, కోనేర్ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు నాకు తెలిసినా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికారులకు అనగా 'చైల్డ్ లైన్' 1098కి, పోలీస్ శాఖ-100కు, కోనేరు కోనేర్ సంస్థ వారికి, గ్రామకార్యదర్శికి, తహసిల్దారుకు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారికి, సీడీపీఓ, బీబీఏ హెల్ప్ లైన్ నెంబరు 18001027222 వారికి, అంగన్వాడీ వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజాప్రతినిధులకు తక్షణమే సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు గ్రామస్తులున్నారు.

## అసంక్రమిత వ్యాధిగ్రస్తులకు అవగాహన

**నవతెలంగాణ-వంగూరు**

మండలంలోని మిట్టసదగోడు గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీహెచ్‌ఓ సుధాకర్ తెలిపారు. అసంక్రమిత వ్యాధి గ్రస్తులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించి, మందులు ఇచ్చారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రోజమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ సుసన్న, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్త యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ పేరుతో దళిత బహుజనుల గొంతుకోస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

• బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్

**కందనూలు :** ఈడబ్ల్యూఎస్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత బహుజనుల గొంతుకోస్తున్నాయని బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం విద్యార్థి నాయకులు, నిరుద్యోగులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదల కోసం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల నిరుపేద దళిత, బహుజనుల పిల్లలు విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారు. కొద్ది రోజుల క్రితం ప్రకటించిన డీఎస్సీ 2024 ఫలితాల్లో వందల్లో ర్యాంకు వచ్చిన దళిత బహుజనుల అభ్యర్థులకు ఉద్యోగం రావడంలేదన్నారు. ఈడబ్ల్యూఎస్ కోట పేరుతో అగ్రవర్ణాల వారికి వేళ్లలో ర్యాంకు వచ్చినాసరే ఉద్యోగం ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు. సమావేశంలో నిరుద్యోగులు, సంఘం నాయకులు శ్రీకాంత్, రాము, జగదీష్, మధు, నవీన్, నిరంజన్, మల్లేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అలంకరణలో వాసవి మాత

**నవతెలంగాణ-కందనూలు**

జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వాసవి కన్యకాపరమేశ్వరి మాతను మహాలక్ష్మి దేవి రూపంలో అలంకరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు హరిబాబు, కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సామూహిక నిత్య పూజలు నిర్వహించారు.





## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం

నవతెలంగాణ - నారాయణపేట

రైతులు నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సరైన మద్దతు ధర పొందాలని నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. శుక్రవారం కొల్లంపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వానాకాలంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కి సరైన మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు నాణ్యమైన వరి ధాన్యం కేంద్రాలకు తీసుకు వచ్చి సరైన మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో జిల్లా టాపర్‌కు సన్మానం



నవతెలంగాణ - మక్తల్

తాజాగా విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో పీఈటీ విభాగంలో జిల్లా మొదటి ర్యాంక్ సాధించిన కాచ్ వార్ వాసి విద్యాసాగర్ గౌడ్‌ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శుక్రవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకే గురుకుల పీఈటీ, గురుకుల పీడీగా ఇప్పటికే ఉద్యోగాలు సాధించగా తాజాగా డీఎస్సీలో పీఈటీగా మూడో ఉద్యోగం సాధించిన విద్యాసాగర్‌ను ఆదర్శంగా తీసుకొని నియోజకవర్గ యువత ఉద్యోగాలు సాధించి మంచి భవిష్యత్ ను నిర్మించుకోవాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ అధ్యక్షుడు బోయ రవికుమార్, మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కాచ్ వార్ మధన్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్, విశ్వనాథ్, నగేష్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శిగా కాద్రు తమ్మప్ప



నవ తెలంగాణ - క్రిష్ణా

తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువత విభాగం నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాద్రు తమ్మప్ప నియామకమైనట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గాసం నరసింహ ముదిరాజ్ తెలిపారు. మండలంలోని ముదుమాల్ గ్రామానికి చెందిన కాద్రు తమప్పను నియమించి, నియా మక పత్రాన్ని, మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతులు మీదుగా శుక్రవారం అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ యూత్ జిల్లా కార్యదర్శిగా తన పై విశ్వాసం వమ్ము చేయకుండా ముదిరాజ్ సామాజిక వర్గ అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే తెలిపారన్నారు, కాద్రు తమ్మప్ప మాట్లాడుతూ ముదిరాజ్ ఐక్యతకు పాటు పడుతూ తన వంతు జాతి ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ..
## గురుకుల విద్యార్థులు



నవతెలంగాణ - ధన్వాడ

ఈ నెల 5 నుంచి 7 వరకు ప్రకాశం స్టేడియం కొత్తగూడెంలో జరిగే 68వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమైఖ్య ఫుట్బాల్ పోటీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అండర్ - 17 ఫుట్బాల్ బాలుర జట్టు తరపున పాల్గొను టకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న వెంకటేష్, సిద్దార్థ ,చరణ్‌కుమార్, అరుణ్‌లు ఇటీవల గద్వాల్‌లో జరిగిన ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి ఈ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పీఈటీ సుగుణాకర్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల కొండాపూర్ గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ రాజారామ్ వైస్ ,ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ,సాంబయ్య నాయక్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## నీరు నిల్వ ఉండకుండా ..
## ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా పోగ్రాం మలేరియా అధికారి డాక్టర్ రాఘవేందర్ రెడ్డి

నవ తెలంగాణ - ఊట్కూర్



ప్రతి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ప్రోగ్రాం మలేరియా అధికారి డాక్టర్ రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా ప్రోగ్రామ్ మలేరియా అధికారి ఆకస్మికంగా పర్యటించి ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు . ఈ సందర్భంగా గృహ సందర్శన చేస్తూ ప్రతి గృహంలో నిల్వ నీటిని ఉంచకుండా ఎప్పటి కప్పుడు శుభ్రం చేసుకోవడం ద్వారా దోమలు పుట్టకుండా కుట్టకుండా ఉంటా యని సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టిన వాళ్లమవుతామని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు నరసింహులు , శంకర్ , ఆరోగ్య కార్యకర్త గోవిందమ్మ , ఆశా కార్యకర్త పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో విద్యార్థి ప్రతిభ

ఇటిక్యాల - నవతెలంగాణ

ఎర్రవల్లి గ్రామం లో శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ అండర్ - 14 అథ్లెటిక్స్ జిల్లా స్థాయిలో తొమ్మిదో తరగతి విద్యార్థి ఎం.డీ.ఇర్ఫాన్ ప్రతిభ కనబర్చాడు. క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి అన్నారు. "డివైఎస్ఓ డాక్టర్ బీ ఎస్ ఆనంద్' 'జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అథ్లెటిక్స్ జిల్లా స్థాయి పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాల్లో క్రీడాకారులకు కొదువ లేదన్నారు విద్యార్థి దశ నుంచే క్రీడలపై మక్కువను పెంచుకోవాలని రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు విద్యార్థులు ఎంచుకున్న క్రీడల్లో వారికి శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దాలని వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పచ్చజెండా ఊపీ పోటీలను ప్రారంభించారు. అండర్ 14 విభాగాల్లో 60 మీటర్లు 600 మీటర్ల పరుగు పందెంలో , లాంగ్ జంప్ పోటీలో మెరిసిన ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి , కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి , ప్రిన్సిపాల్ నందిని కేని , ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు అభినందించారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ - నారాయణపేట



నారాయణపేట జిల్లా కేంద్రంలోని శిలా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం పేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా వార్ల విజయకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు.

# సర్వేలో ఒక్క కుటుంబం మిస్‌కావొద్దు : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

డిజిటల్ కుటుంబ సర్వేకు ఎంపిక చేసిన పైలెట్ గ్రామాలు, వార్డుల పరిధిలో ఏ ఒక్క కుటుంబం మిస్ కాకుండా సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 15 వ పైలెట్ వార్డులో కొనసాగుతున్న డిజిటల్ సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్వే ఎలా చేస్తున్నారు? కుటుంబ సభ్యుల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారు? కొత్త కుటుంబాల జాబితాను ఎలా తయారు చేస్తున్నారని సర్వే బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇంతవరకు వార్డులో ఎన్ని కుటుంబాల సర్వే పూర్తయిందని అడిగారు. 15 వ వార్డులోని మొత్తం 246 కుటుంబాలకు గానూ 205 కుటుంబాల సర్వే పూర్తయిందని, ఇంకా 40 కుటుంబాల సర్వే చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సునీత కలెక్టర్‌కు వివరించారు. వాటితో పాటు కొత్త కుటుంబాల వివరాలను కూడా నమోదు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. డిజిటల్ కార్డు కోసం చేస్తున్న ఈ కుటుంబ సర్వేలో వార్డులోని ఏ ఒక్క కుటుంబం మిస్ కాకుండా ఒకటికి రెండుసార్లు పరిశీలించి సర్వే చేయాలని కలెక్టర్ సర్వే సిబ్బందికి సూచించారు.

**డీఎస్సీ వెరిఫికేషన్ సెంటర్ తనిఖీ..**

జిల్లాలో డీఎస్సీ 2024 అభ్యర్థుల ధ్రువ పత్రాల



పరిశీలన మూడవరోజు కొనసాగాయి. జిల్లాలో ఇప్పటివరకు 350 అభ్యర్థుల ధ్రువపత్రాలను వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ సిక్త పట్నాయక్ ధ్రువపత్రాల పరిశీలన కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించారని, అక్కడ ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయ? అని అక్కడ ఉన్న అభ్యర్థులను అడిగి తెలుసు కున్నారు. తనిఖీ కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల హెల్ప్ డిస్క్ లను చూసి కలెక్టర్ అభినందించారు. ఇంకా రానీ అభ్యర్థుల వివరాలు తెలుసుకొని వారికి నేరుగా ఫోన్ ద్వారా తెలియచేసి ధ్రువ పత్రాలను వెరిఫికేషన్ కు వచ్చే విధంగా తెలియజేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థుల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.గంట గంటకి వివరాలు తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. అభ్యర్థుల నివృత్తి కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎవరైనా అభ్యర్థులు ఫేక్ ధ్రువపత్రాలను సమర్పించినట్లుగా తెలిస్తే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, జిల్లా విద్యాశాఖ సెక్టర్ల అధికారులు శ్రీనివాస్, రాజేంద్ర కుమార్, పద్మ నలిని, రామచంద్ర చారి, నాగార్జున వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉన్నారు.

# వెంటనే ఫోర్‌లైన్ రహదారి పనులు చేపట్టాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

నారాయణపేట - మక్తల్ ప్రధాన రహదారి గుంతల మైన మారిందని వెంటనే 4 (ఫోర్) లైన్ రహదారి మంజూరు చేసి పనులు ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ వెంకట్రామరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చెక్ పోస్ట్ దగ్గర ఉన్న మక్తల్ ,నారాయణపేట ప్రధాన రహదారిని సీపీఐ(ఎం) బృందం పరిశీలించి ఫ్లెక్సీ కార్డులతో అక్కడే నిరాశన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మక్తల్ - నారాయణపేట ప్రధాన రహదారి గుంతల మయంగా మారి రాకపోకలకు అంతరాయంగా ఏర్పడిందన్నారు. కొల్లూర్ గ్రామ గేట్ నుంలచి తిప్రస్ పల్లి గ్రామ సమీపం వరకు రోడ్డుపై పెద్దగా గుంతలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై వాహనాలు నడపాలన్న రైతులు ఎద్దుల బండ్లు తీసుకుని వెళ్లాలన్నా ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు. 108 అంబులెన్స్ రహ దారిపై నుంచి వెళ్లాలన్న ఇబ్బందులు తప్పటం లేదని ఆవేదనవ్యక్తం చేశారు. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులకు ప్రమాదాలు సంభవించే అవకాశం లేకపోలేదని అన్నారు. మరోపక్క రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంతలలో వర్షపు నీరు నిలువ ఉండి రాకపోకలకు అంతరాయంగా మారి ందని పేర్కొన్నారు. అప్పుడప్పుడు నామ మాత్రంగా రోడ్డు పనులు చేయించడంతో పూర్తిస్థాయి రోడ్డు పనుల సమస్య పరిష్కారం కావటం లేదని ఆరోపించారు. దాదాపు సంవత్సరాల తరబడి రోడ్డు గుంతల మయంగా మారిందని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఫోర్ వే లైన్ రహదారి మంజూరు చేసి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతకుముందు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ చింతా రవి కి అందజేసి రోడ్ పై గుంతలు ఏర్పడిన విషయంపై వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు శివశంకర్ , అంజప్ప, సోను , సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

**రోడ్డు పనులు చేపట్టాలని వినతి..**

నారాయణపేట జిల్లాలోని నారాయణపేట, మక్తల్, అప్పక్ పల్లి, కోటకొండ గ్రామాలకు రోడ్లు సక్రమంగా లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, రహదారులు అధ్వానంగా మారాయని వాటిని వెంటనే బాగు చేయాలని కోరుతూ శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు( సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ అధికారి బాలరాజు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్ రామ్ మాట్లాడుతూ నారాయణపేట నుంచి మక్తల్ కు వెళ్లే రోడ్డు గుంతల మాయంగా మారిందని నిత్యం వేలాది ప్రజలు ప్రయాణించే రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజలు అవస్థలకు గురి అవుతున్నారని అన్నారు. అత్యవసర సేవలకు, నిత్య అవసర పనులకు, జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే గుంతల రోడ్డు వల్ల ప్రయాణానికి ఆటంకంగా మారిందని తెలిపారు. నారాయణపేట, మక్తల్ రోడ్డు నిర్మించిన కొద్ది కాలంలోనే మళ్లీ మరమ్మతులకు రావడం కాంట్రాక్టర్ నాణ్యత లేని పనుల కారణంగా రోడ్డు గుంతల మయంగా మారిందని అన్నారు. కోట్ల రూపాయలు పెట్టి నాణ్యత లేని రోడ్డు వేసిన సదరు కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పక్ పల్లి కోటకొండ రోడ్డు పనులు పూర్తిగా ఆగిపోయాయని వెంటనే ప్రారంభించాలని కోరారు. వర్షం వస్తే బురద, ఎండ ఉంటే దుమ్ము, ధూళి తో ప్రయాణికులు సతమత మవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా రెండు ముఖ్యమైన రహదారులను వెంటనే పూర్తిచేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బొమ్మన్ వాడు బల్ రామ్, కె.కాశప్ప, ప్రకాష్ ,చుక్క గోవిందు, టి.రవి మల్లేష్ ,శంకర్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవోకు వినతి



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని నిడుగుర్తి గ్రామంలో నెలకున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, సీపీఐ(ఎం) మండలం నాయకులు అంజప్ప, శంకర్, సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ మాట్లాడుతూ మండలంలోని నిల్ గుర్తి గ్రామంలోని ఎస్సీ వాడ, కుర్వ గే రి ప్రాంతంలో ఏళ్ల తరబడి నీటి సమస్య ఏర్పడిందని వాటిని పరిష్కరించడం లో అధికారులు శ్రద్ధ వహించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గతంలో సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసిన వెళ్లిన సమస్య మాత్రం పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. గ్రామంలోని విధుల్లో పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు పెరిగి విష సర్పాలు సంచరి స్తున్నాయని, దీంతో ప్రజలు భయోందోళనకు గురవుతున్నారని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పంచాయత్ కార్యదర్శి దృష్టి తీసిన వెళ్లిన నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న సేవలు ..



నవ తెలంగాణ - నారాయణపేట

డీఎస్సీ 2024 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కేంద్రంలో పీఆర్‌టీయూ టీఎస్ సహాయ కేంద్రం సేవలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అభ్యర్థులకు సహాయ సహకారాలు అందిస్తూ వచ్చిన అభ్యర్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి, ప్రధానకార్యదర్శి పీ.వెంకటరెడ్డి, గౌ.అధ్యక్షులు తిరుపతి, వివిధ మండలాల బాధ్యులు, జనార్దన్, సత్య నారాయణ రెడ్డి, రమేష్, బలరాం, తి మ్మన్న, నర్సింహా రెడ్డి, అజయ్, లక్ష్మన్న, భాస్కర్, బి.శ్రీకాంత్, గోపాల్ రెడ్డి, అనిల్ కుమార్, రాజు నాయక్, శ్రీనివాస్, మహేష్, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం

నవ తెలంగాణ క్రిష్ణా / మక్తల్



బిసి సేన జిల్లా ప్రధాన కార్యదర్శి వాకిటి భీమశంకర్‌కు జిల్లా , మండల నాయకులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇటీవలే బీసీ సేన జిల్లా కార్యదర్శిగా నియమితులైన ముదుమల్ గ్రామానికి చెందిన వాకిటి భీమాశంకర్‌ను కృష్ణా, మగనూరు మండల బీసీ సేన మండల అధ్యక్షులు మ్యకల్ భీమ్, హోటల్ ఆంజప్పను జిల్లా నాయకులు మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లోని ఉన్న బీసీ సామాజిక వర్గీయులందరూ ఐకమత్యంగా ఉండి రాజ్యాధికార దిశగా పోరు సాగాలని, అందరికీ సామాజిక న్యాయం జరగాలని , రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేయని అన్నారు.చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షుడు సేలేటి వెంకటేష్, మహాదేవప్ప, షేక్ సర్ఫరాజ్, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## లలితాదేవిగా అమ్మవారు

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవీ మాత లలిత దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఉదయం గణపతి ప్రార్థన సాయంత్రం సామూహిక కుంకుమార్చన బతుకమ్మలను ప్రతి ఇంటి నుంచి అంగరంగ వైభవంగా తయారు చేసుకుని ఆలయంలో మహిళలు, చిన్నారులు, ఆటపాటలతో , దాండియా నృత్యాలతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో దేవాలయ ప్రాంగణం మొత్తం మార్మోగింది. అనంతరం భజన భక్తులు భజనలతో పాటలు పాడుతూ వారితో పాటు వచ్చిన భక్తులు శ్రద్ధతో, భక్తితో భజనలు చేశారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమమొక్కులు తీర్చుకుంటున్నారు. సాయంత్రం అమ్మవారు గరుడ వాహనం పై దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం వచ్చిన భక్తులకు అల్పాహారం వితరణ చేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్యయువజన సంఘం, పట్టణ ప్రజలు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

# పార్టీకోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు

- ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్

నవ తెలంగాణ - అలంపూర్

కాంగ్రెస్ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు దక్కుతుందని ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయ కమిటీ ప్రమాణ ప్రమాణ స్వీకారానికి సంపత్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత హాజరయ్యారు. అనంతరం బీఆర్ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గుర్తింపు దక్కుతుందని, సీతారామ రెడ్డి ఆర్డీఎస్ చైర్మన్‌గా, కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరంగా శ్రమిస్తున్న సతీష్ రెడ్డి కి కూడా త్వరలోనే మంచి పదవి ఇచ్చి గౌరవిస్తామని అ న్నారు. సంపత్ కుమార్ ఉన్నంత కాలం కార్య కర్తలను కంటికి రెప్పలా చూసుకోవడం జరుగు తుందని, స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి కాంగ్రెస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆలయ చైర్మన్ గా నాగేశ్వర్‌రెడ్డి కి, ఆయా స్థాయిలలో కాంగ్రెస్ అభివృద్ధి కోసం పనిచేస్తున్న నాయకులకు పాలక మండలి సభ్యులుగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవులు, టెలికాం శాఖ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇస్మాయిల్, ఆయా మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీనియర్స్ జూనియర్స్‌కు ఆదర్శంగా ఉండాలి

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు

నవతెలంగాణ - మల్దకల్

సీనియర్స్ జూనియర్స్‌కు ఆదర్శంగా ఉండాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలమొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ జీ. కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డీఐఈఓ ఎం. హృదయ రాజు విశిష్ట అతిథులుగా పూర్వపు కళాశాల ప్రిన్సి పాల్ రమేష్ లింగం ఇతర కళాశాల ప్రిన్సిపాల్ లు వీరన్న,రాములు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డీఐఈఓ మాట్లాడుతూ ద్వితీ య సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులతో స్నేహ పూర్వకంగా ఉంటూ గురు వులను గౌరవిస్తూ కళాశా లలో సంస్కారాన్ని కొత్త విద్యార్థులకు నేర్పి ఆదర్శంగా నిలవాలని అన్నారు. లక్ష్యాలను నిర్దేశిం చుకుని ఉన్నత స్థానాలకు ఎద గాలని సూచించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య భవిష్యత్తుకు మంచి లక్ష్యాన్ని నిర్దేశిస్తుందని, ఈ స్థాయిలో కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు అధిరోహించవచ్చని అన్నారు. పూర్వపు ప్రిన్సిపాల్ రమేష్ లింగం మాట్లాడుతూ ఈ కళాశా లకు రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో అనేక ర్యాంకులు సాధించిన చరిత్ర



ఉందని , ఆ చరిత్రను నిలబెట్టే బాధ్యత ఇప్పుడు కొత్తగా చేరే విద్యార్థుల పైన ఉందని సూచించారు. ఇతర కళాశాలల ప్రిన్సిపాల్ లు మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన విలువైన ప్రేరణత్మకమైన సూచనలు సలహాలు చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టు కున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం రామాంజనేయులు గౌడ్, నరసింహులు , గోవర్ధన్ శెట్టి , భాగ్యలక్ష్మి, దేవసే నారెడ్డి , శ్రీనాథ్ , తిమోతి , రవి ప్రకాష్ శెట్టి , ఇఫ్తికర్ , కమలహాసన్ , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
నమ్మదగిన తెలుగు దినపత్రిక
జోగులాంబ - గద్వాల
శనివారం | అక్టోబర్ 05, 2024 | www.navatelangana.com

## మత్స్యకారుల సంక్షేమానికి కృషి

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ ప్రభుత్వం మత్స్య కారుల సంక్షేమానికి కృషి చేస్తుందని గద్వాల ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల పట్టణంలోని సంగాల చెరువులో శుక్రవారం మత్స్య కారులకు ఉచితంగా చేపలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కలెక్టర్ బీ.ఎం సంతోష్ చేతుల మీదుగా సంగాల చెరువులో రిజర్వాయర్‌లో 80 వేల చేప పిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వందశాతం రాయితీపై మత్స్య కారులకు చేపపిల్లలను సరఫరా చేసిందన్నారు. రాష్ట్రంలో కుల వృత్తులను కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో నదులు, సముద్రాల శాతం తక్కువ అని అయినా ఉన్న నీటి వనరులనే సద్వినియోగం చేసుకుని చేపల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అన్ని చెరువులను అభివృద్ధి చేసి చేపపిల్లలను పెంచేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించిందని అన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని మత్స్యకారుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గద్వాల మత్స్యకారుల తరపున ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, కౌన్సిలర్స్ మురళి, నరహరి శ్రీనివాసులు, మత్స్యకారుల జిల్లా అధికారి, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు వెంకట్ రాములు, నాయకులు కార్యకర్తలు మత్స్యకారులు అధికారులు పాల్గొన్నారు.

## వెంకటకృష్ణ ట్రేడర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - ధరూర్

రాయచూర్ జిల్లా కేంద్రంలోని గంజి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు కుమారుడు గోపాలకృష్ణ, సోదరుడు కుమారుడు హరికృష్ణల నూతన వెంకటకృష్ణ ట్రేడర్స్ షాప్‌ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శుక్రవారం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యేను యజమాని పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి మిఠాయి తినిపించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయచూర్ మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి, రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప , ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు ఉరుకుందు, తిమ్మారెడ్డి, యుగంధర్ గౌడ్, చంద్రశేఖర్, కురుమన్న, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని మన్నాపురం గ్రామంలో విష్ణు గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి, కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు విష్ణు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అం దించి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి, జీ. వేణుగోపాల, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు డీ.ఆర్ విజయ్, కురుమన్న , విజయ్ రెడ్డి, నాగన్న మహిళానాయకురాలు మధుమతి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన..
## వీఆర్‌ఏ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు

నవతెలంగాణ - ధరూరు



జోగులాంబ గద్వాల జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణను శుక్రవారం వీఆర్‌ఏ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు నాయకులు ఎన్ గోవిందు నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మాని ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాల యంలో పనిచేస్తున్న వీఆర్‌ఏల సమస్యలపై జరుగుతున్న అన్యాయాలు అక్రమాలను సమగ్రంగా విధులు నిర్వహణ పట్ల వీఆర్‌ఏలకు ప్రమోషన్లు పొందిన వారికి పని భారం కూడా తగ్గించి జీతాలు నెలనెలా సక్రమంగా అందే విధ ంగా చూడాలని, అదనంగా సిబ్బందిని పిలిపించి పరిపాలన తగ్గించాలని విన్నవించారు.కార్యక్రమంలో ఎరుకలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వోల్గుమ బాలు రము మాజీ వీఆర్‌ఓ సంఘం నాయకులు వరదరాజులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

జోగులాంబ గద్వాల్ జిల్లాకు అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ)గా నూతనంగా వచ్చిన లక్ష్మీ నారాయణని గట్టు మాజీ ఎంపీపీ జే. విజయ్ కుమార్ కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. గట్టు మండలంలో ముంపు గ్రామాలైన ఆలూరు, చిన్నోనిపల్లి గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాలకు రావలసిన ఆర్ అండ్ ఆర్ నిధులు పెండింగ్ పట్టా సర్టిఫికెట్స్, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఆ గ్రామాలను సందర్శించి పూర్తిస్థాయిలో గ్రామాల అభివృద్ధికి సహకరించాలి కోరారు.

## కానిస్టేబుల్ సస్పెండ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పీడీఎస్ బియ్యాం అక్రమ రవాణకు సహకరించిన కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా ఐజ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్ . కృష్ణయ్య బాధ్యతా రహితంగా వ్యవహరిస్తూ పీడీఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేసే వారికి సహకరిస్తున్నారన్న సమాచారం మేరకు.. విచా రణ చేపట్టగా అట్టి విషయ రుజువైనందున టీఎస్‌సీఎస్ (సీసీఎల్‌ఏ) రూల్స్ ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందున శాఖ పరమైన క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పోలీసు కానిస్టేబుల్ కృష్ణయ్య ను ఎస్పీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసు అధికారుల పని తీరు ను, సమాజంలో వారి ప్రవర్తనను పోలీస్ శాఖ నిశితంగా పరిశీలిస్తుందని, పోలీస్ శాఖలో పనిచేస్తూ ఇలాంటి చర్యలను ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు.

## పిడుగు పాటుకు ఆవు మృతి



నవ తెలంగాణ - ధరూరు

మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో ఉరుములు మెరుపులతో కూడిన ఈదురుగాల వర్షం పెద్ద ఎత్తున కురిసింది. దీంతో తెల్లవారుజామున పిడుగు పాటుకు ఆవు మృతి చెందింది. ఆవు విలువ దాదాపు రూ.30 వేలకు పైగా ఉంటుందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆలయ కమిటీ చైర్మన్‌గా బీ.నాగేశ్వర్ రెడ్డి

నవ తెలంగాణ - అలంపూర్



ఐదవ శక్తిపీఠం జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర ఆలయాల ధర్మకర్తల మండలి శుక్రవారం నిర్వహించిన ప్రమాణ స్వీకారం తో కొలువుదీరింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ గా బి.నాగేశ్వర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ధర్మకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, ఆలయాలకు వచ్చే యాత్రికులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతోపాటు, ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఆలయ ధర్మకర్తలుగా జయరాముడు, జగన్మోహన్ నాయుడు, నాగ శిరోమణి, చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కుర్వ గోపాల్, సురేంద్ర స్వామి, సరస్వతి, వెంకటేశ్వర్లు, పులేందర్, కో ఆప్షన్ సభ్యులుగా ఆనంద్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జోగులాంబ బాల బ్రహ్మేశ్వరాలయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పకడ్బందీగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహించాలి

• కలెక్టర్ బీ. ఎం. సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలో అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీ కార్డు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలో ఎంపికైన గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో ఐదు బృందాలతో కుటుంబాల ఆధారంగా సర్వే జరుగుతోందని, కుటుంబాల వివరాలను రేషన్ కార్డ్ ,ఆధార్ కార్డు ద్వారా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబంలో పెద్ద వయసు కలిగిన మహిళా ఉంటే ఆమె పేరునే ప్రామాణికంగా తీసుకోవాలని, డిజిటల్ కుటుంబ సర్వే సోమవారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీ కుటుంబం సర్వేలో భాగం కావాలని, ఎలాంటి తప్పులు లేకుండా, పకడ్బందీగా సర్వేను పూర్తి చేయాలన్నారు. సర్వే ముగిసిన ప్రతీ ఇంటిపై 'సర్వే పూర్తి' అని తెలిపే విధంగా గుర్తు పెట్టాలన్నారు. ఈ సర్వే ప్రక్రియను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించడం, సరైన సమాచారాన్ని సేకరించాలన్నారు. ఇతర జిల్లాల వ్యక్తులు ఉంటే వారికి సర్వే మాత్రం ఒకే స్థానంలో మాత్రమే జరగాలని, ఇతర రాష్ట్రాల వ్యక్తులను సర్వే ప్రక్రియలో పరిగణనలోకి తీసుకోకూడదని అన్నారు. పైలెట్ కింద ఎంపికైన గ్రామలు, వార్డులో ఏ ఒక్క కుటుంబం మిస్ కాకుండా సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ డిజిటల్ కార్డ్ పైలెట్ సర్వే కు ప్రజలు అందుబాటులో ఉండి సర్వే బృందాలకు సహకరించి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్, సర్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ..**

పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన పత్తిని సజావుగా కొనుగోలు చేసే విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పత్తి కొనుగులు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సీజన్ లో జిల్లావ్యాప్తంగా 1.29 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేయడం జరిగిందన్నారు. ఎకరాకు 10 క్వింటాళ్ల చొప్పున దాదాపు 12.91లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. ఇందుకు గాను అలంపూర్ లో ఒక పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగు తుందని తెలిపారు. రైతులు తమ పండించిన పత్తికి మద్దతు ధర అందాలంటే కచ్చితంగా తేమ శాతం 8-12 ఉండేటట్లు చూసుకోవాలన్నారు. నాణ్యమైన మేలు రకం పత్తికి కనీస మద్దతు ధర రూ. 7,521/- కాగా, మామూలు పత్తికి రూ. 7,121/- చొప్పున చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేకరి ంచిన పత్తిని ఎప్పటికప్పుడు గోదాములకు తరలిం చాలని, సీసీఐ ద్వారా రైతులకు వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చూడాలన్నారు. ఈ మాసంతం వరకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, సీసీఐ కమర్షి యల్ అధికారి రోహన్ దుబే , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలి : సీఐటీయూ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైల్వేలలో ప్రైవేటీకరణ విధానాలను నిలుపుదల చేసి రైల్వే రంగంలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులను వెంటనే రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. రైల్వే కార్మికుల సమస్యలు పరిష్క రించాలని శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్లోని స్టేషన్ మేనే జర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వేలో ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు పరు స్తున్నదని విమర్శించారు. రైల్వే రంగాన్ని ఆదాయ కో ణంలో కాకుండా సామాజిక కోణంలో ప్రభుత్వం చూడడం లేదని, దీంతో ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ వ్యక్తులకు రైల్వే సంపదను ధారధతం చేస్తున్నదని విమర్శించారు. రైల్వే ప్రయివేటీకరణతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా రిటీలకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కోల్పోయి వెట్టి చాకిరీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే ప్రైవేటీకరణ వల్ల ప్రయాణికులపై అదనపు బారం పడటమే కాకుండా ప్రయాణికులకు అందించే సౌక ర్యాలలో కోత పెడు తుందని అన్నారు.అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనాలు చెల్లించి బోనస్ ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ అపాయింట్మెంట్ లెటర్స్ ఇవ్వా లని, రైల్వే యాజమాన్యం ద్వారా కాంట్రాక్టు కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికు లందరికీ ప్రతి నెల ఏడవ తేదీ లోపే జీతాలు చెల్లిం చాలని రైల్వే యాజమాన్యం జీతాలు చెల్లించే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినెల వేతన వివ రాలను తెలిపే పే స్లిప్ లను అంద జేయాలని అక్రమంగా కార్మికుల జీతాలలో కోతలను విధించారదని డిమాండ్ చేశారు. కాంట్రాక్టులు మారిన ప్రతిసారి కార్మికులను తొలగి ంచడం అలవాటుగా మారిందని , కాంట్రాక్టులు మారిన గతంలో పని చేసిన కార్మికులనే విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణి ంచిన గాయపడిన కార్మికులకు నష్ట పరిహారం చెల్లించాలని కాంట్రాక్టు కార్మికు లందరికీ పీఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, బోనస్, ప్రసూతి సెలవులు, సాంఘిక భద్రత , సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైల్వే కార్మికులను రెగ్యులర్ చేసేంత వరకు సీఐ టీయూ వారికి అం డగా ఉండి పోరా డుతుంద న్నారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ, రైల్వే కార్మికులు హుస్సేనమ్మ చిట్టెమ్మ, సుగుణమ్మ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న, పట్టణ అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా వ్యవహరించడం తగదు

• ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకల భీమన్న





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా వ్యవహరించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకల భీమన్న అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సరస్వతి ఉన్నత పాఠశాలలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పీ అనుబంధ సంఘాల సమా వేశం జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జాతీయ నాయకులు పాల్గొని మాట్లాడారు. ఆగస్ట్ 1 న సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుకు ముఖ్యమంత్రి విరుద్ధంగా వ్యవరిస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీం కోర్టు స్పష్టంగా వివరించిందన్నారు. తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి స్పందించి, అందరి కన్నా ముందు తీర్పును స్వాగతించారన్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారం.. ఉద్యోగ నియామకాలు చేపడు తామని , ప్రస్తుత నోటిఫికేషన్లకు కూడా వా టిని వర్తింపజేస్తామని, అవసరం అయితే ఆర్డినెన్సు తీసుకు వస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చారన్నారు. వర్గీకరణను నేటికీ అమలులోకి తీసుకురాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మీద చాలా నమ్మకం పెట్టు కొని ఆయన మాటను బలంగా విశ్వసించామన్నారు. ఆగష్టు 22 వ తేదీన ముఖ్య మంత్రిని దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో కలిశామని, త్వరగా ఎస్సీ వర్గీకరణ అమలులోకి తేవాలని , అప్పటి వరకు ఉద్యోగ నియామకాలు నిలిపి వేయాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఒక కమిటీ వేసి పంజాబ్ తమిళనాడులో అధ్య యనం చేసి రిపోర్ట్స్ తెప్పించుకొని వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకు వస్తామని చెప్పారని పేర్కొన్నారు. రెండు నెలలు గడిచినప్పటికీ ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకురాలేదని వాపోయారు. ఎస్సీ వర్గీకరణ లేకుండా 11,062 ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తూ మాదిగలకు అన్యాయం చేశారని అన్నారు. ఇది మాదిగ జాతిని నమ్మించి మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. మంత్రి దామోదర రాజనర్సింహని పక్కనే పెట్టుకొని డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం అంటే మాదిగలను భ్రమల్లో పెట్టి మోసం చేసినట్లేనని అన్నారు. 9 వ తేదీన నియామక పత్రాలు ఇస్తామ న్నారు .సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన తర్వాత డీఎస్సీ పరీక్షలు జరిగాయని, డీఎస్సీ ఫలితాలలో ఎస్సీ వర్గీకరణ ఎందుకు అమలు చేయలేదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మల్లిఖార్జున్ ఖర్గే,కొప్పుల రాజు మాటలు విని మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తున్నారన్నారు. మేము రోడ్డుకెక్కే పరిస్థితి రాదని అనుకున్నాం.. రేవంత్ రెడ్డి వల్లే రోడ్డు మీదకు రాబోతున్నామని అన్నారు. ఈ సమా వేశంలో జిల్లా నాయకులు అశోక్,గంజిపేట పరుశ రామ్ మాదిగ , జిల్లా కో కన్వీనర్ ఐజ ఆంజనేయులు మాదిగ, జిల్లా నాయకులు చాగదోన తిమ్మన్నా మాదిగ, జిల్లా నాయకులు చింతరేవుల ఆంజనే యులు, గట్టు ఏసన్న ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రుల్లో దోపిడీలను అరికట్టాలి

• వైద్యపరీక్షల పేరిట నిలువు దోపిడీ • తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ రాజ్



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రైవేట్ ఆసుపత్రిలో జరుగుతున్న దోపిడీలను అరికట్టాలని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ రాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జ్వరం వస్తే ప్రైవేట్ ఆస్పత్రిలో నయం చేసుకోవడానికి వెళితే రక్త పరీక్షల పేరిట ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో పరీక్షలు చేసి ప్లేట్లెట్స్ (రక్త కణాలు) పడిపోయాయని పేర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డెంగీ వ్యాధులు భారీగా వస్తున్నాయని ప్రై వేట్ ఆస్పత్రుల్లో రోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అవసరం లేకున్నా స్కానింగ్, ఎక్స్ రేలు రాస్తున్నట్లు విమర్శించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలకు సంబంధించిన ధరల పట్టికను ఏర్పాటు చేయకపోవడంతో వారు ఆడిందే ఆట.. పాడింది పాటగా కొనసాగుతుందన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు పర్యవేక్షించాల్సి ఉన్నా పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు వైద్యపరీక్షలు, చికిత్సలకు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నా రన్నారు. తక్షణమే ప్రతి ఆసుపత్రిలో ధరల పట్టికను తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ప్రజలకు కనిపించే విధంగా ఆస్పత్రి బయట , లోపల ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం ఆర్డర్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఆసు పత్రులు, క్లినిక్‌లు వైద్యపరీక్షలు, చికిత్సల ధరల పట్టికలను పెట్టే విధంగా చూడాలని కోరారు. వైద్యపరీక్షకు ఎంత ధర, చికిత్సలకు ఎంత ధర అనే బోర్డులను ప్రదర్శించాలని , లేనిచో నోటీసులు ఇచ్చి ఆపై లైసెన్సులను రద్దు చేసేవిధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీల నరసింహులు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విస్తరణ అధికారులపై ..
## అదనపు భారాన్ని తగ్గించాలి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వ్యవసాయ విస్తరణ అధికారులపై ప్రభుత్వం మోపుతున్న అదనపు పని బారాలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వ్యవసారంగంలో డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) రూపొందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ అగ్రి మిషన్స్ పథకం వ్యవసాయ విస్తరణ అధికారులలపై అదనపు పని భారాలు మోపే విధంగా ఉందని విమర్శించారు. ప్రభుత్వం సహాయకులను నియమించకుండానే డిజిటల్ క్రాప్స్ చేయమని ఏ ఈ ఓలపై ఒత్తిడీ తీసుకురావడం సరైంది కాదని అన్నారు. సర్వే నిబంధనల ప్రకారమే ప్రతి 25 మీటర్లకు ఒక ఫోటో తీయాలని ఒకవేళ 25 మీటర్ల లోపు కూడా వేరు వేరు పంటలు ఉంటే వేరువేరు ఫోటోలు తీయవలసి ఉంటుందని ఈ విధంగా ఎకరానికి కనీసం 20 ఫోటోలు తీయాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో దాదాపు ఒక్కో ఏ ఈఓ పరిధిలో కనిష్టంగా 15 వేల ఎకరాలు గరిష్టంగా 20 వేల ఎకరాల వరకు ఉంటాయని, ఒక్కో క్లస్టర్ పరిధిలో దాదాపు 30,000 పైగా ఫామ్స్ నింపాల్సి ఉంటుందని 50 వేలకు పైగా ఫోటోలు తీసి అప్ లోడ్ చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఎలాంటి సహాయకులు లేకుండా ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఇప్పటికే ఏఈఓ లు గ్రామ స్థాయిలో రైతు భరోసా, రైతు బీమా, పీఎం కిసాన్ , పంట నష్టం సర్వే , ధాన్యం సేకరణ , రుణమాఫీ , కుటుంబ సర్వే వంటి 49 రకాల విధులను నిర్వహిస్తూ తీవ్ర పని ఒత్తిడీని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ భౌగోళిక విస్తీర్ణాన్ని సర్వే చేసేటప్పుడు బీడు భూములు సర్వే నంబర్లు ఫారెస్ట్ ల్యాండ్ వంటివి ఉంటాయని, దాదాపు 65 శాతం మహిళలు ఉన్న ఏ ఈ ఓ వ్యవస్థలో ఇలాంటి నిర్మానుష్య ప్రదేశాల్లోకి ఎలాంటి సహాయకులు లేకుండా మహిళా ఏ ఈ ఓ లు ఒంటరిగా వెళ్లి ఏవిధంగా విధులు నిర్వహి స్తారని ప్రశ్నించారు. సర్వే చేస్తున్నప్పుడు కొన్ని సందర్భాల్లో ఫోన్ సిగ్నల్స్ సరిగా పనిచేయవని, చార్జింగ్ ఎక్కువ సేపు ఉండదని నిర్ణీత సమయానికి పనులు పూర్తి చేయలేదని, మళ్లీ అధికారులే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అప్పుడు ఎవరు బలి కావాలన్నారు. క్షేత్ర స్థాయిలో పంట పొలాల్లో తిరుగుతున్న సందర్భంగా అనేక విషపురుగులు తారాసపడతాయని పురుగుల మందుల వాసనలను పీల్చవలసి వస్తుందని ఉద్యోగ భద్రత లేకుండా రేపు జరగబోయే పరిణామాలకు ఎవరు బాధ్యులన్నారు. ప్రభుత్వం ఏఈఓల బాధలను అర్థం చేసుకోవాల్సింది పోయి డిజిటల్ క్రాప్ సర్వే యాప్‌ను డౌన్లోడ్ చేసుకోలేదని సర్వే ప్రారంభించలేదని ఏఈఓలను 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని నోటీ సులు పంపడం వంటి అణచివేత చర్యలకు పాల్పడడం సరైంది కాదన్నారు. తక్షణమే ప్రభుత్వం ఏ ఈ ఓ లను చర్చలకు ఆహ్వానించి వారి సమస్యలను తెలుసుకొని ఏఈఓలకు సహకారంగా క్షేత్రస్థాయిలో కర్ణాటక, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్టుగా ఏఈఓ సహాయకులను నియమించాలని ఏఈఓ లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏ ఈఓలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సీపీఐ(ఎం) అండగా ఉంటుందని తెలిపారు.

## సీసీరోడ్డు పనులకు భూమిపూజ



నవతెలంగాణ- ఇటిక్యాల

ఎర్రవల్లి మండలం కొండెరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు సొమనాద్రి పోతురాజు శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. కొండెరు గ్రామం లో మసీదు ప్రాంతం చేరువుకట్ట దగ్గర సీసీ రోడ్డుకు భూమి పూజ చేసి పని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేయాలి గ్రామాభివృద్ధి చేయటమే లక్ష్యం అని అన్నారు. మునుముందు ఇంకా ఇలాంటి అభివృద్ధి గ్రామాల్లో త్వరలోనే చాలా జరుగుతా యన్నారు. ఈ కార్యక్రమంల సిరాజ్, కె.బీచూపల్లి,తెలుగు రాముడు, తెలుగు అయ్యన్న, బీ.హనుమంతు, తమ్మప్ప గౌడ్,కె.లక్ష్మన్న, జాకీర్ పాషా మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పురుషోత్తంరెడ్డికి ఘన నివాళి

నవతెలంగాణ - ధరూర్

పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి గద్వాల జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్, గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సరితా తిరుపతయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు డియర్ శ్రీధర్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన తండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుషోత్తం రెడ్డి మృతి బాధాకరం అని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

